


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక :70 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 15 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 70 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 15 NOVEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

# అను నేను...

### అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ హెూదా చేపట్టిన రఘురామ






- ఏపీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామకృష్ణరాజు ఎన్నిక
- కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన అయ్యన్న, చంద్రబాబు, పవన్
- రఘురామను అభినందించిన కూటమి ఎమ్మెల్యేలు

పెన్ పవర్ డెస్క్:లక్కీ పర్సన్ అంటే రఘురామకృష్ణరాజు అనే చెప్పాలి. గతంలో ఎంపీ అయి ఉండి, నియోజకవర్గంలో అడుగుపెట్టలేనంతగా తీవ్ర సమస్యలను ఎదుర్కొని, మొన్నటి ఎన్నికల్లో ఎంపీ టికెట్ వస్తుందో రాదో తెలియకుండా, చివరికి ఎమ్మెల్యే టికెట్ పై పోటీ చేసి... గెలుపొంది... నేడు ఏకంగా డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికయ్యారు. అంతకంటే భాగ్యం ఏమిటంటే... రఘురామను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వంటి హేమాహేమీలు చైర్ వద్దకు సగౌరవంగా తీసుకునివెళ్లి కూర్చోబెట్టారు. వారి వెంట బీజేపీ తరఫున విష్ణుకుమార్ రాజు కూడా ఉన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చైర్ లోంచి లేచి రఘురామను కూర్చోబెట్టారు.

ఏపీ అసెంబ్లీ ఉప సభాపతిగా ఎన్నికైన రఘురామ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు చంద్రబాబు, పవన్, అయ్యన్న శుభాకాంక్షలు తెలిపారు. ఇతర కూటమి ఎమ్మెల్యేలు చైర్ వద్దకు వెళ్లి రఘురామకు అభినందనలు తెలిపారు.

అంతకుముందు, చైర్ వద్దకు వెళ్లే క్రమంలో రఘురామ... చంద్రబాబుకు పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పవన్ ను ఆత్మీయంగా హత్తుకుని హర్షం వ్యక్తం చేశారు.

## పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఏపీ సర్కారు నూతన పాలసీలు

- ప్రభుత్వ పాలసీలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన
- 2047 నాటికి ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్న చంద్రబాబు
- అందుకే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడించారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు. రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనేది ప్రభుత్వ లక్ష్యమని,

వివరాలు 2లో..

## రఘురామకృష్ణరాజుకు శుభాకాంక్షలు తెలిపిన విజయసాయిరెడ్డి

- ఏపీ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన రఘురామకృష్ణరాజు
- ఆశ్చర్యకరమైన రీతిలో రఘురామకు విషెస్ తెలిపిన విజయసాయి
- పదవి ఔన్నత్యాన్ని నిలబెడతారన్న నమ్మకం ఉందంటూ ట్వీట్




వివరాలు 2లో..

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డు...

- అత్యధికంగా అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న మోదీ
- మొత్తం 14 పురస్కారాలతో మోదీ టాప్
- పాప్యులారిటీ పరంగా ప్రపంచ నేతల్లో ముందున్న భారత ప్రధాని



పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయంగా ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పన క్కర్లేదు. పాప్యులారిటీ పరంగా ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నారు. సోషల్ మీడియాలో సరేసరి. ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్... ఇలా ఏ సోషల్ మీడియా వేదిక చూసినా మోదీ ఫాలోవర్స్

వివరాలు 2లో..

## రుమల శ్రీవారికి రూ.2 కోట్ల ఆభరణం..

### మాజీ చైర్మన్ మనవరాలు విరాళం



పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారికి రూ.2 కోట్ల విలువైన స్వర్ణాభరణం విరాళంగా అందింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్, దివంగత నేత డీకే ఆదికేశవులనాయుడు మనవరాలు చైతన్య ఈ విరాళం అందజేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా స్వర్ణ వైజయంతీ మాలను స్వామి వారికి చైతన్య సమర్పించారు. ఈ ఆభరణాన్ని ఉత్సవమూర్తులకు అలంకరించనున్నట్లు టీటీడీ చైర్మన్ తెలిపారు. కాగా, ఇలాంటిదే మరో స్వర్ణ వైజయంతీ మాలను తిరుచానూరులోని పద్మావతీ అమ్మవారికి సమర్పించనున్నట్లు చైతన్య తెలిపారు. శుక్రవారం తిరుచానూరు అమ్మవారిని దర్శించుకుని విరాళం అందజేయనున్నట్లు వివరించారు.

## మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్



- శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించారన్న లోకేశ్
- అందుకే ఆనాడు చంద్రబాబు బాయ్ కాట్ చేశారని వెల్లడి
- జగన్ రెడ్డి కుటుంబం గురించి తాము ఏనాడూ మాట్లాడలేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## కర్మ ఎంత బలంగా ఉంటుంటో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం

### ఏపీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామ ఎన్నిక

### చైర్ లో కూర్చోబెట్టిన చంద్రబాబు, పవన్

### ఇది దేవుడి స్క్రిప్టు అంటూ పవన్ వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించారు. రఘురామను చైర్ లో కూర్చోబెట్టిన అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ప్రసంగించారు. కర్మ ఎంత బలంగా ఉంటుందో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం అన్నారు. నరసాపురం లోక్ సభ

వివరాలు 2లో..



## రఘురాజుకు ఊరట... విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు

వివరాలు 2లో..

### వైసీపీకి ఎదురుదెబ్బ

### ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటును రద్దు చేసిన హైకోర్టు

### హైకోర్టు తీర్పు నేపథ్యంలో నేడు ఈసీ కీలక నిర్ణయం

### విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ రద్దు

పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చేసుకుంది. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దయింది. ఈ ఉప ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ ను కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా రద్దు చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ రద్దు చేస్తూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అసలేం జరిగిందంటే... ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై మండలి చైర్మన్ మోషేన్ రాజు అనర్హత వేటు వేశారు. వైసీపీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న రఘురాజుపై ఆరోపణలు



## కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదు



పెన్ పవర్ డెస్క్:కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా..? కేసీఆర్,

వివరాలు 2లో..

## నాటు నాటు పాట ఎంత హిట్టో రఘురామ రచ్చబండ కూడా అంతే హిట్



- ఏపీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామ
- అభినందనలు తెలుపుతూ చంద్రబాబు ప్రసంగం
- రఘురామ పోరాట యోధుడు అంటూ కితాబు

పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా టీడీపీ శాసన సభ్యుడు రఘురామకృష్ణరాజు నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు.

వివరాలు 2లో..

## ఆ ప్రభుత్వం పిల్లల కోసం ఏం చేస్తుందనేది చూడాలి

### జాతీయ బాలల దినోత్సవం

### చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి

### చంద్రబాబు పాదయాత్ర అంశాన్ని ప్రస్తావించిన వైనం

పెన్ పవర్ డెస్క్:భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు (నవంబరు 14) సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటుండడం తెలిసిందే. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి చిన్నారులందరికీ జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నేడు సోషల్ మీడియాలో

వివరాలు 2లో..



## రఘురామ నా క్లాస్ మేట్

- ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామకృష్ణరాజు
- అభినందనలు తెలిపిన అసెంబ్లీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు
- రఘురామతో తన అనుబంధం 46 ఏళ్ల నాటిదని వెల్లడి
- మీ రాజసం తగ్గనివ్వవద్దు అంటూ సూచన

పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోలాహలం నెలకొంది. టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు డిప్యూటీ స్పీకర్ గా ఎన్నిక కాగా, ఆయనకు శుభాభినందనలు తెలుపుతూ ప్రముఖుల ప్రసంగాలు కొనసాగాయి. బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు కూడా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన రఘురామతో తన అనుబంధం గురించి వివరించారు. "అధ్యక్షా... మీరు, నేను కలిసి చదువుకున్నాం. 1978లో నేను ఆంధ్రా యూనివర్సిటీలో బీఫార్మసీలో

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### సమానత్వం నినాదమేనా

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ మన దేశంలో మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం లేదు. ఆకాశంలో సగం అంటూ పేరున్న మహిళలు ఇప్పటికీ అధికారానికి దూరంగా ఉంటున్నారు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య పాలనలో, ఒక మహిళా ప్రధానమంత్రి, ఒక మహిళా అధ్యక్షురాలు మాత్రమే అధికారం చేపట్టగా, మిగిలిన వారందరూ పురుషులే. దేశవ్యాప్తంగా మహిళల అభివృద్ధికి, లింగ సమానత్వానికి మధ్య అంతరం రోజురోజుకూ పెరుగుతోంది. కొంతమంది మేధావులు స్త్రీలు, పురుషులు సమానమని, కానీ పురుషులు కొంచెం ఎక్కువ సమానమని చెబుతారు. ఫలితంగా మహిళల అభివృద్ధి, సమానత్వం అనేవి కేవలం మాటలుగానే మిగిలిపోతున్నాయి. సంప్రదాయాల పేరుతో నేటి స్త్రీలను పురుషుల అణిచివేతకు గురిచేస్తూనే ఉన్నారు. అయితే, రాజ్యాంగం స్త్రీలను, పురుషులను సమానంగా గుర్తించి గౌరవిస్తుంది. ఆర్టికల్ 15(3) ప్రకారం రాష్ట్రం మహిళల అభివృద్ధి, అభ్యున్నతి కోసం ప్రత్యేక చట్టాలు చేయవచ్చు. ఆర్టికల్ 39(బి) ప్రకారం సమాన వేతనాలు చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన జీవనోపాధి కల్పించాలి. ఆర్టికల్ 15ం(ఇ) ప్రకారం ప్రతి పౌరుడు మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేయాలి. అయితే దేశంలోని ప్రతి అంశంలోనూ రాజకీయ జోక్యం వల్ల వారి అభివృద్ధి కుంటుపడుతోంది.కాలంతో పాటు సమాజం, ఆలోచనలు రెండూ మారుతున్నాయి. కానీ, మహిళల విషయంలో మాత్రం ఇది భూమిపై కనిపించదు. ఇది ఆధునిక యుగం.. ఈ యుగంలో మనిషి సైన్స్ ద్వారా రోజుకో కొత్త అవిష్కరణలకు జీవం పోస్తున్నాడు. కానీ, స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించే విషయంలో సమాజం శతాబ్దాల వెనక్కి వెళుతుంది. ప్రపంచబ్యాంకు నివేదిక కూడా అదే నమ్ముతుంది.ప్రపంచ బ్యాంకు 2023లో ప్రచురించిన నివేదిక ప్రకారం ప్రపంచంలోని 14 దేశాల్లో మాత్రమే మహిళలకు వ్యాపారం, చట్టంలో సమాన హక్కులు ఉన్నాయి. ఈ దేశాలు బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, ఐస్లాండ్, ఐర్లాండ్, లాట్వియా, లక్సెంబర్గ్, పోర్చుగల్, స్పెయిన్, స్వీడన్, జర్మనీ , నెదర్లాండ్స్. చట్టపరమైన వ్యాపార దృక్కోణంలో పురుషులు, మహిళలకు పూర్తి సమాన హక్కులను అందించే 14 దేశాలు ఇవి. 2023లో తొలిసారిగా 100 పాయింట్లు సాధించిన వారి జాబితాలో జర్మనీ, నెదర్లాండ్‌లు చేర్చబడ్డాయి. అంటే ఈ రెండు దేశాలు స్త్రీ, పురుషుల హక్కులను అనేక విషయాల్లో సమానంగా చేశాయి. అత్యంత పేదరికాన్ని అంతం చేయడం మరియు భాగస్వామ్య శ్రేయస్సును పెంచడం అనే ప్రపంచ బ్యాంక్ లక్ష్యాలకు లింగ సమానత్వం ప్రధానమైనది. ఎక్కువ లింగ సమానత్వం, మహిళల ఆర్థిక సాధికారత యొక్క మొత్తం ఎజెండా కూడా స్మార్ట్ ఎకనామిక్స్ అని విశ్వసిస్తున్నారు ఎందుకంటే ఇది ఉత్పాదకతను పెంచుతుంది తర్వాతి తరం సామాజిక అభివృద్ధి కోసం అవకాశాలు సహా ఇతర అభివృద్ధి ఫలితాలను మెరుగుపరుస్తుంది. అమ్మాయిలు, మహిళలు అబ్బాయిలు పురుషులకు సమానమైన హక్కులు అవకాశాలు లేకపోతే ఏ సమాజం, దేశం లేదా ఆర్థిక వ్యవస్థ తన పూర్తి సామర్థ్యాన్ని సాధించలేవని రుజువైంది. మహిళల ఆర్థిక సాధికారత సాధించడం చాలా పెద్ద పని. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం గత దశాబ్దాలుగా మహమ్మారికి ముందు 50% కంటే తక్కువగా ఉంది. టర్కీలో, గత కొన్ని దశాబ్దాలుగా స్త్రీల శ్రామిక శక్తి భాగస్వామ్యం పురుషుల కంటే కనీసం 2:1 కారకంతో స్థిరంగా వెనుకబడి ఉంది. కరోనా మహమ్మారి దానిని మరింత దిగజార్చింది: 66% మంది పురుషులతో పోలిస్తే, కేవలం 29% మంది మహిళలు కార్మిక శక్తిలో పాల్గొంటున్నారు. కానీ మహిళల ఆర్థిక భాగస్వామ్యం వల్ల కలిగే ప్రయోజనాలు అపారమైనవి. జీతంతో కూడిన ఉద్యోగాలలో పని చేయడం సమాన వేతనాలు పొందడం ద్వారా మహిళలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమాన భాగాన్ని కలిగి ఉంటే ప్రపంచ సంపద గణనీయంగా పెరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా లింగ సమానత్వం మరియు మహిళల ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం మా పనికి ఎల్లప్పుడూ ప్రధానమైనది మరియు కొనసాగుతుంది, కానీ ముఖ్యంగా మహమ్మారి ప్రభావం నుండి కోలుకోవడానికి మేము కృషి చేస్తున్నప్పుడు. ప్రపంచ బ్యాంక్ గ్రూప్ యొక్క పని లింగ సమానత్వంపై ఒక వ్యూహంతో మార్గనిర్దేశం చేయబడింది, ఇది విద్య ఆరోగ్యంలో లింగ అంతరాలను మూసివేయడం, మరింత మెరుగైన ఉద్యోగాలకు అడ్డంకులను తొలగించడం మరియు మహిళల యాజమాన్యం భూమిపై నియంత్రణకు అడ్డంకులను తొలగించడం వంటి అనేక కీలక రంగాలపై దృష్టి సారించింది. , హౌసింగ్ మరియు బ్యాంక్ ఖాతాలు.ఉదాహరణకు, తల్లిదండ్రుల సెలవు హక్కు సమానంగా చేయబడింది. ఇది కాకుండా, పురుషులు, స్త్రీలను సమానంగా ఉంచే అనేక హక్కులు ఉన్నాయి.వెస్ట్ బ్యాంక్, గాజా ఈ జాబితాలో అట్టడుగున ఉన్నాయి. ఇక్కడ మహిళలకు వాణిజ్యపరమైన, చట్టపరమైన హక్కులు దాదాపు లేవు. దీని తరువాత యెమెన్, సూడాన్ , ఖతార్ ఉన్నాయి. ఈ దేశాల్లో కూడా మహిళలకు వృత్తిపరమైన, చట్టపరమైన హక్కులు చాలా తక్కువ. 2019 జాబితాలో సౌదీ అరేబియా అట్టడుగున ఉంది. కానీ, ఇటీవల అక్కడ అమలులోకి వచ్చిన కొత్త చట్టాల తర్వాత సౌదీ అరేబియా స్కోరు మెరుగుపడి 71.3 శాతంతో 136వ స్థానంలో ఉంది.

# పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఏపీ సర్కారు నూతన పాలసీలు

- మొదటి పేజీ తరువాయి

పెట్టుబడి ప్రాజెక్టులు నిర్దేశిత సమయానికి మొదలయ్యేలా ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేయాలనేది లక్ష్యమని, ఎంఎస్ఎంఈల ద్వారా రూ.50 వేల కోట్ల పెట్టుబడులు ఆశిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్ గా మార్చాలనేది ప్రభుత్వ విధానమని తెలిపారు. అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రావాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఏ పాలసీ అయినా 2024 నుంచి 2029 వరకు కచ్చితంగా అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రతి చోట ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. పారిశ్రామిక పార్కులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉంటాయని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని చెప్పారు. ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త విధానాలు అమలు చేస్తామని తెలిపారు. "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. అమరావతి, విశాఖ, రాజమండ్రిలో ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటవుతాయి. విజయవాడ, తిరుపతి, అనంతపురంలో టాటా ఇన్నోవేషన్ హబ్ లు వస్తున్నాయి. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం.

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్ దీదీ కేంద్ర పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు డ్రోన్ పైలెట్ గా ట్రైనింగ్ ఇస్తాం. వ్యవసాయ రంగంలో 10 వేల మందికి పైగా మహిళలకు డ్రోన్లపై శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో భాగం ప్రతి ఉత్పత్తికి ఒక క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. పండించే పంటకు విలువ జోడిస్తేనే అధిక ఆదాయం పొందవచ్చు. విలువ జోడించడం ద్వారా ఏపీ ప్రపంచానికే ఫ్రూట్ బాస్కెట్ గా అవతరిస్తుంది" అని చంద్రబాబు వివరించారు.

# ఆ ప్రభుత్వం పిల్లల కోసం ఏం చేస్తుందనేది చూడాలి

- మొదటి పేజీ తరువాయి

స్పందించారు. పిల్లలను ఎలా చూసుకుంటున్నదనే దానిపైనే ఒక సమాజం అసలు స్వభావం తెలుస్తుందని నెల్సన్ మండేలా పేర్కొన్న విషయాన్ని నారా భువనేశ్వరి ప్రస్తావించారు. ఒక ప్రభుత్వ పాలన ఎలా ఉందో చెప్పాలంటే ఆ ప్రభుత్వం పిల్లల కోసం ఏం చేస్తుందనేది చూడాలి అని అభిప్రాయపడ్డారు. "చంద్రబాబు గారు... గతంలో బాలల హక్కుల రక్షణకు భారత యాత్ర చేపట్టిన కైలాస్ సత్యార్థి గారితో పాటు వీధుల్లో పాదయాత్ర చేశారు. బాలలపై లైంగిక దాడులు, అక్రమ తరలింపు వంటి చర్యలను అరికట్టేందుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలతో కలిసి వీధుల్లో పాదయాత్ర చేయడం భారతదేశంలోనే మొదటిసారి. చిన్నారుల పట్ల ఆయన ఎంత నిజాయతీతో, బాధ్యతతో పనిచేస్తారో చెప్పడానికి అదొక ఉదాహరణ.

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులకే కాదు... సమాజం మొత్తానికి ఉంది. ఆ బాధ్యతను నైతికంగా నెరవేర్చడం ద్వారా... రేపటి సమాజాన్ని ప్రపంచం గర్వించేలా తీర్చిదిద్దుదాం" అంటూ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు.

## రఘురామకృష్ణరాజుకు శుభాకాంక్షలు తెలిపిన విజయసాయిరెడ్డి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఎన్నికవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, రఘురామకు ఆశ్చర్యకరమైన రీతిలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి నుంచి శుభాకాంక్షలు అందాయి. ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కుర్చీ అధిష్ఠించబోతున్నందుకు కంగ్రాచ్యులేషన్స్ శ్రీ రఘురామకృష్ణ రాజు గారూ అంటూ విజయసాయి ట్వీట్ చేశారు.

"సభ హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని మీరు నిలబెడతారన్న నమ్మకం నాకుంది. గతంలో జరిగిన ఘటనలను గతానికే వదిలేసి, గతకాలపు నీడల నుంచి పైకి ఎదుగుతారని... తద్వారా గౌరవప్రదమైన పదవికి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నాను" అంటూ విజయసాయి పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డు...

- మొదటి పేజీ తరువాయి

సంఖ్య కోట్లల్లో ఉంటుంది. ఇదిలా ఉంటే... పురస్కారాల పరంగానూ మోదీ అరుదైన ఘనత సాధించారు. వివిధ దేశాలు అందించే అత్యున్నత పౌర పురస్కారాలు పొందినవారిలో మోదీనే నెంబర్ వన్. ఇప్పటివరకు ఆయన 14 అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నారు. మరే ప్రపంచ నేతకు ఇన్ని అవార్డులు దక్కలేదు.

**మోదీ పురస్కారాల జాబితా...**

1. కింగ్ అబ్దుల్ అజీజ్ సాష్ పురస్కారం– సౌదీ అరేబియా (2016)
2. స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్– ఆఫ్ఘనిస్థాన్ (2016)
3. గ్రాండ్ కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తీనా అవార్డ్ – పాలస్తీనా (2018)
4. ది ఆర్డర్ ఆఫ్ జాయెద్ అవార్డ్– యూఏఈ (2019)
5. ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్– రష్యా (2019)
6. ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ నిషాన్ ఇజుద్దీన్– మాల్దీవులు (2019)
7. కింగ్ హమాద్ ఆర్డర్ ఆఫ్ రెనైస్సాన్స్– బహ్రెయిన్ (2019)
8. లెజియన్ ఆఫ్ మెరిట్– అమెరికా (2020)
9. ది ఆర్డర్ ఆఫ్ ది డ్రుక్ గ్యాల్పో– భూటాన్ (2021)
10. ఎబ్కాల్ అవార్డ్– రిపబ్లిక్ ఆఫ్ పలావ్ (2023)
11. ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ– ఫిజీ (2023)
12. గ్రాండ్ కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ లోగోహు– పాపువా న్యూ గినీ (2023)
13. ది ఆర్డర్ ఆఫ్ నైల్– ఈజిప్ట్ (2023)
14. ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్– ఫ్రాన్స్ (2023)

ఇవి కాకుండా, అనేక దేశాల ద్వితీయ అత్యున్నత పౌర పురస్కారాలు, వివిధ సంస్థల అవార్డులు కూడా ప్రధాని మోదీ చాలా అందుకున్నారు. మరి కొన్ని దేశాలు పురస్కారాలు ప్రకటించగా, వాటిని స్వీకరించాల్సి ఉంది.

# నాటు నాటు పాట ఎంత హిట్టో రఘురామ రచ్చబండ కూడా అంతే హిట్

- మొదటి పేజీ తరువాయి

తన ప్రసంగంలో చంద్రబాబు... రఘురామను ఒక పోరాట యోధుడిగా, ధైర్యసాహసాలకు మారుపేరుగా అభివర్ణించారు. కల్మషం లేని వ్యక్తి రఘురామ అని పేర్కొన్నారు.

గతంలో ఎవరెంత భయపెట్టాలని చూసినా, వెనుకంజ వేయకుండా, తాను నమ్ముకున్న సిద్ధాంతం ప్రకారం ముందుకెళ్లారని కొనియాడారు. ఆ సమయంలో ఏమాత్రం భయపడి ఉన్నా రఘురామ పరిస్థితి ఎలా ఉండేదో అని వ్యాఖ్యానించారు. కానీ అన్ని కష్టాలను నిబ్బరంగా ఎదుర్కొన్నారని ప్రశంసించారు. ఆనాడు ఎలాంటి కుట్రలు చేయకపోయినా, ఏకపక్షంగా వ్యవహరించి రఘురామపై రాజద్రోహం కేసు పెట్టారని చంద్రబాబు వెల్లడించారు.

2021 మే 14న రఘురామను అరెస్ట్ చేశారని, ఆ రోజు ఆయన పుట్టినరోజు అని తెలిపారు. పుట్టినరోజునే అరెస్ట్ చేసిన పైశాచిక ఆనందం పొందారని, ఒక ఎంపీని అరెస్ట్ చేసి కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం దేశంలో సంచలనం సృష్టించిందని వివరించారు. హార్ట్ సర్జరీ చేసిన వ్యక్తిని ఆ విధంగా టార్చర్ చేయడం గతంలో జరగలేదని అన్నారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను... ఇలాంటి ఘటనను ఎప్పుడూ చూడలేదు, వినలేదు... బహుశా ఇదే మొదటిది, చివరిది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు."ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్ర చేశారంటూ రఘురామపై నాడు రాజద్రోహం కేసు పెట్టారు. టీవీ5, ఏబీఎన్ చానళ్లతో కలిసి కుట్ర చేశారని ఆరోపణలు మోపారు.

ఎన్ని కష్టాలు ఎదురైనా రఘురామ ఆత్మస్థైర్యం కోల్పోలేదు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత హిట్టయిందో... రాజకీయాల్లో రఘురామ రచ్చబండ కార్యక్రమాలు కూడా అంతే హిట్టయ్యాయి. ఆయన డిప్యూటీ స్పీకర్ గా నిబద్ధతతో పనిచేస్తారని విశ్వసిస్తున్నాను" అంటూ చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## రఘురాజుకు ఊరట... విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు

- మొదటి పేజీ తరువాయి

మోపారు. శాసనమండలి చైర్మన్ నిర్ణయాన్ని ఎమ్మెల్సీ రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. రఘురాజు పిటిషన్ పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... మండలి చైర్మన్ తీసుకున్న అనర్హత నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఇందుకూరి రఘురాపై అనర్హత ఉత్తర్వులు చెల్లవంటూ హైకోర్టు తీర్పునిచ్చింది. అనర్హత వేటు నిర్ణయాన్ని రద్దు చేస్తూ... రఘురాజు ఎమ్మెల్సీగా కొనసాగవచ్చంటూ న్యాయస్థానం స్పష్టం చేసింది.

హైకోర్టు తీర్పుతో... విజయనగరం స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించాల్సిన అవసరం లేకుండాపోయింది. కాగా, ఈ ఉప ఎన్నిక కోసం వైసీపీ తన అభ్యర్థిగా ఇప్పటికే శంబంగి చిన అప్పలనాయుడిని ప్రకటించింది. కానీ ఉప ఎన్నిక రద్దుతో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది.

# మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్

**పెన్ పవర్ డెస్క్:**గత వైసీపీ పాలనలో చంద్రబాబు ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్ కాట్ చేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ ఆయన ఇవాళ శాసనమండలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, వైసీపీ ప్రచారం పట్ల బదులిచ్చారు. "చంద్రబాబు సభ నుంచి పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు గారు హౌస్ కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తుపెట్టుకోండి మీరు. ఈ సభ గౌరవ సభగా మారిన తర్వాతే మళ్లీ వస్తా అన్నారు. నా తల్లిని అవమానించిన విషయం మీకు గుర్తులేదా? ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు కూడా అదే విధంగా పెడుతున్నారు. నా తల్లిని అవమానించలేదని మీరు ఏవిధంగా మాట్లాడతారు? మీరున్నారా హౌస్ లో? షర్మిల గారిని అవమానిస్తారు, విజయలక్ష్మి గారిని అవమానిస్తారు, నా తల్లిని అవమానిస్తారు! ఇవన్నీ గుర్తులేవా మీకు? నేను కూడా మీలాగే మాట్లాడగలను... కానీ, ఏనాడూ మేం మాట్లాడలేదు. జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు. మా సభ్యులు కూడా ఏనాడూ మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానిస్తే చూస్తూ కూర్చోమంటారా? 2022 వరకు చంద్రబాబు ప్రతి రోజూ హౌస్ కు వచ్చారు. ప్రతి రోజూ హౌస్ లో నిలబడ్డారు. సింగిల్ గా నిలబడ్డారు సింహంలా. గుర్తుపెట్టుకోండి, పోరాడారు. నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్ కాట్ చేసి బయటకు వెళ్లారు. సభలో మా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి! మరి, ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా. జగన్ రెడ్డి కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని బొత్స అంటున్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? వైసీపీ మండలిపక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్ గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు" అంటూ నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

## రఘురామ నా క్లాస్ మేట్

- మొదటి పేజీ తరువాయి

చేరాను. యూనివర్సిటీ మొత్తానికి ఫస్ట్ సీట్ నాదే అధ్యక్షా. కాలేజీకి వెళ్లాక... ఇంకా ఎవరెవరు చేరారు అనే ఆసక్తి ఉండడం సహజం. పది రోజుల తర్వాత మీరు కూడా బీఫార్మసీలో చేరడం జరిగింది అధ్యక్షా. అయితే మనిద్దరం రెండు నెలల కాలమే బీఫార్మసీలో కలిసి ఉన్నాం. ఆ తర్వాత నేను ఇంజినీరింగ్ సీటు రావడంతో వెళ్లిపోయాను. మీరు బీఫార్మసీలో కొనసాగారు. ఆ తర్వాత మీరు పీజీ కూడా చేశారు. మీకు, నాకు 46 సంవత్సరాల అనుబంధం ఉంది అధ్యక్షా!" అని విష్ణుకుమార్ రాజు వెల్లడించారు.

**నేను బీజేపీలో ఉండడం వల్ల తప్పించుకున్నాను**

గత ప్రభుత్వం ఎవరినీ వదల్లేదు. ఏదో ఒక రకంగా ఇబ్బందులకు గురిచేసింది. భౌతికంగా ఇబ్బందులు, లేకపోతే ఆర్థికంగా ఇబ్బందులు సృష్టించారు. ఏదైనా ఉంటే నేను కూడా ఓపెన్ గా మాట్లాడే వ్యక్తిని. నాపై కూడా అప్పుడు కేసు పెట్టారు. నా అదృష్టం ఏమిటంటే... నేను బీజేపీలో ఉన్నాను. లేకపోతే... మీకు ఏ విధంగా ట్రీట్ మెంట్ జరిగిందో, నాక్కూడా అదే జరిగేది... బీజేపీలో ఉండడం వల్ల తప్పించుకున్నాను. ఆ రోజున పెద్దలు కొంత అభయం ఇచ్చారు కాబట్టి బతికి బయటపడ్డానని అనుకుంటున్నాను.

**మీ నుంచి ఇక పల్లెటూరి భాష వినలేం అధ్యక్షా!**

ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న మీకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండి సీటు ఇచ్చారు. మీరు అద్భుతమైన విజయం సాధించి ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ అయ్యారు. మేం ఎప్పుడో చిన్నప్పుడు విన్న పల్లెటూరి వాడుక భాషను, యాసను, ప్రాసను మీ నుంచి వింటుండేవాళ్లం.

## కర్మ ఎంత బలంగా ఉంటుంటో చెప్పడానికి రఘురామ ఉదంతమే నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగుపెట్టనివ్వబోమని సవాల్ చేసిన వారు ఇవాళ మీ ముందు అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోయారు... కర్మ అంటే ఇదే... రఘురామ డిప్యూటీ స్పీకర్ పదవికి ఎన్నిక కాగా, రఘురామ ముందుకు వారు రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి... ఇది దేవుడు రాసిన స్క్రిప్టు... ఇది ప్రజాస్వామ్యం గొప్పదనం అని పవన్ వివరించారు. "గత ప్రభుత్వంలో మనమందరం ఏదో ఒక రకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాం... గత ప్రభుత్వ హయాంలో రాజకీయాలు కలుషితం అయ్యాయి... ఎన్ని కష్టాలు ఎదురైనా మీ పోరాట పటిమ అభినందనీయం... ఉండి అసెంబ్లీ స్థానం నుంచి 56 వేలకు పైగా మెజారిటీతో మీరు అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ అయ్యారు. ఆ పదవికి వన్నె తెచ్చి, సభను గౌరవ సభగా ఉన్నత స్థానానికి చేర్చుతారని ఆశిస్తున్నాను. క్రిమినల్ మైండ్ సెట్ తో ఉన్న వాళ్లను రాజకీయాల్లోకి రానివ్వకూడదు. నేర మనస్తత్వం ఉన్నవాళ్లు వ్యవస్థలను గౌరవించరు, రాజ్యాంగ విధానాలను గౌరవించరు. గతంలో రఘురామకృష్ణరాజును ఎలా బాధించారో చూశాం. అంతకుముందు, సుప్రీంకోర్టు జడ్జిలను కూడా వదల్లేదు. ఓ మోస్తరు కార్యకర్తలను కూడా వదల్లేదు. ప్రతిపక్షంలో ఎవరినీ వదల్లేదు. స్వయంగా వారి పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికైన రఘురామను ఇబ్బందిపెట్టారు. విధానాల పరంగా విభేదించినందుకు శారీరకంగా, మానసికంగా వేధించారు. ఎంపీని అరెస్ట్ చేస్తారు, ఇబ్బంది పెడతారు అని అనుకున్నాం కానీ... నాడు రఘురామపై థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించడం, బెదిరించడం దారుణం. ఆ రోజున రఘురామ పరిస్థితిపై చంద్రబాబు వెంటనే స్పందించారు, ఏం జరుగుతుందోనని నాక్కూడా భయం వేసింది. ఆయన పరిస్థితి పట్ల చాలా ఆవేదన కలిగింది. క్రిమినల్స్ రాజ్యమేలితే ఎలా ఉంటుందో ఆ రోజున నాకు అర్థమైంది. ఓటు చీలనివ్వకూడదని నేను తీసుకున్న నిర్ణయం సరైనదేనని... మిమ్మల్ని డిప్యూటీ స్పీకర్ పదవిలో చూశాక అర్థమైంది. మిమ్మల్ని ఈ పదవిలో చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉంది" అంటూ రఘురామను ఉద్దేశించి పవన్ వ్యాఖ్యానించారు.

# కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదు

- మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు.గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు.

# రహదారి వెంబడి పిచ్చి మొక్కలు తొలగించండి

**పొన్నూరు పెన్ పవర్ నవంబర్14**

పొన్నూరు మండలం ఆలూరు- కట్టెంపూడి-తాళ్లపాలెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు పెరిగి రోడ్డుపై వాలిపోయి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందిగా మారింది. రెండు వాహనాలు ఎదురెదురుగా రావాలంటే ప్రమాద భరితంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం వ్యవసాయ పనులకు వెళ్లే ఈ రహదారి చిట్టెడవీని తలపిస్తుందని పేర్కొన్నారు. మొక్కలు వేపుగా పెరగటం వలన విష సర్పాలు ఎక్కువగా సంచరిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.







10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

## జర్నలిస్ట్ ఉత్తరాది హరిప్రసాద్ పై

# కత్తులతో దాడి ?

### తృటిలో తప్పించుకున్న జర్నలిస్ట్?

### చాతిపైన పొడిచిన దుండగులు?

### పుంగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాదితుడు

**పలమనేరు నవంబరు 14,(పెన్ పవర్)**



నియోజకవర్గ పరిధి పెద్దపంజాణి మండలం, బట్టందొడ్డి రెవిన్యూ సర్వే నెంబర్ 500/2బి నందు విస్తీర్ణం 4.28 ఎకరాల భూమిని ఉత్తరాది హరిప్రసాద్ తన భార్య ఉత్తరాది గీత పేరున 2012 వ సంవత్సరం డీకేటి భూమిని కొనుగోలు చేశారని ఆయన వివరించారు. ఐతే అప్పటి నుండి ఎవరైతే భూమిని కొనిచ్చారో వాళ్ళే కౌలుకు చేసుకుంటుండేవారు. దీనికి ప్రతిఫలంగా ప్రతి సంవత్సరం కౌలుకు సంబంధించిన పంట ఇస్తుండేవారు. ఈ సంవత్సరం ఇవ్వకుండా ఉండగా ఏమని సదరు కౌలుదారుడు మునిరాజ ను అడుగగా మన భూమిని బెల్లం వెంకట్రామయ్య ఆక్రమించుకున్నాడని చెప్పారు. వెంటనే ఉత్తరాది హరిప్రసాద్ వెళ్ళి సదరు భూమి డాక్యుమెంట్లు చూపమని బెల్లం వెంకట్రామయ్య ను అడగగా ఈరోజు, రేపు అంటూ గడపడం జరిగింది. ఐతే ఉత్తరాది హరిప్రసాద్ కు బెల్లం వెంకట్రమణ, చలమంగళం రమణల ద్వారా భూమిలోకి వస్తే చంపేస్తామంటూ బెధిరించడం జరిగిందని ఆయన ఆరోపించారు.అదే విధంగా వార్తాకథనాలు వచ్చాయని,ఇదే వాడికి చివరి పంచాయతీ,ఇక పంచాయతీలు చేయడానికి వాడు ఉండడు అంటూ ఇతరులతో చెప్పడం జరిగింది.ఐతే ఈనెల 10వ తేది ఎవరో పొలం వద్ద జేసిబితో పనిచేయిస్తున్నారని అక్కడికి వెళ్తే బెల్లం వెంకట్రామయ్య దాదాపు పదిమంది రౌడీలను వెంటబెట్టుకొని వచ్చి కత్తులతో దుర్భాశలు ఆడి ఎవడిదిరా భూమి అంటూ దాడికి ప్రయత్నించారు. వెంటనే అక్కడి నుండి తప్పించుకొని పెద్దపంజాణి పోలీస్టేషన్ కు వెళ్ళి పిర్యాదు చేయగా పిర్యాదు చేసి నాలుగు రోజులైనా కేసునమోదు చేయలేదని అన్నారు.బెల్లం వెంకట్రామయ్య దగ్గర పాసుపుస్తకాలు ఉన్నాయని చెప్పడంతో ఖాతా నెంబరు లేకుండా,జమున పేరుగల పట్టా రద్దుచేయకుండా ఇతనికి పట్టాదారు పాసుపుస్తకం ఎలా వచ్చినదో చెప్పాలంటే పెద్దపంజాణి తాహశిల్దార్ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు గాని,విచారణ గాని చేయలేదు. వెంకట్రామయ్య అడ్వకేటు దగ్గర నుండి కే.విట్ పంపడం జరిగింది.అందులో సారాంశం ఏమిటంటే సర్వే నెంబర్ 500/2బి కి వెంకట్రామయ్య కు రెవిన్యూ అధికారులు పాసుపుస్తకాలు ఇచ్చారని చెప్పడం జరిగింది.రెవిన్యూ అధికారులు అసలైన పట్టాదారు జమున పేరున గల పట్టా రద్దు చేయకుండా ఏవిధముగా ఇతనికి పాసుపుస్తకం ఇస్తారు. వెంకట్రామయ్య చూపిన పాసుపుస్తకం నకిలీ పాసుపుస్తకం ఖాతా నెంబర్ 327 సదరు ఖాతా నెంబర్ భజంత్రి జమున పేరున గలదు.ఒకరి పేరున గల ఖాతా నెంబర్ ఇంకోక్కరికి ఇవ్వరు అనే సంగతి పాపం బెల్లం వెంకట్రామయ్య కు తెలియదేమో అనుకుంటాను. అలాగే అతనికి నిజంగానే పట్టాదారు పాసుపుస్తకం రెవిన్యూ వారు ఇచ్చిఉంటే మొదట జమున కు సంబందించిన పాసుపుస్తకం రద్దుపరచాలి. అలా కాకుండా ఏవిధముగా పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారు.అంతే కాకుండా బెల్లం వెంకట్రామయ్య భార్య నాగరత్నమ్మ వైద్య ఆరోగ్య శాఖ లో ఏ.యన్.యం.గా పెద్దపంజాణి మండలం లో విధులు నిర్వహిస్తుంది.ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పేరున అసైన్మెంట్ భూమికి పట్టా ఏవిధముగా ఇస్తారని,బెల్లం వెంకట్రామయ్య, బోర్ వెల్ శివ, మాలమహానాడు మంజునాథ్ నుండి తనకు,తన కుటుంబ సభ్యులకు ప్రాణహాణి ఉందని,కావున ఉన్నతాధికారులు నకిలీ పాసుపుస్తకాల పై విచారణ చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఉత్తరాది హరిప్రసాద్ దంపతులు పలమనేరు ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించారని గురువారం ఉదయం తన ఇంటి నుండి వాకింగ్ కోసం శెట్టిపేట వరకు వెళ్ళి వస్తుండగా మార్గమద్యలో బెల్లం వెంకట్రామయ్య,బోర్ వెల్ శివ,ఇంకో గుర్తుతెలియని వ్యక్తి ఉత్తరాది హరిప్రసాద్ పై దాడి చేసి,కత్తులతో పొడిచి పరారైనారని, ఉత్తరాది హరిప్రసాద్ ప్రస్తుతం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సతీసుకుంటున్నారు.ఎట్టకేలకు చౌడేపల్లి పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించారు.





## విదేశీ పక్షుల రాక, నూతన కొంగలుగా

# సంభ్రమాశ్చర్యల్లో ప్రజలు

### ఆస్ట్రేలియా నుంచి వచ్చినట్లు గా గుర్తింపు

### పొలాల్లో గగన్ వీధుల్లో కీలకీల రావాలు చేస్తూఎగురుతూ ప్రజలను , రైతుల నుఆనంద పరుసున్న పక్షులు

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**

గిద్దలూరు లో నూతనంగా విదేశీ పక్షులు వచ్చేసాయి. పట్టణ శివార్లలో ఉన్న పంటపొలాలలో ఒక్కసారిగా ఈ విచిత్రమైన కొంగలు రావడంతో అక్కడ పొలాలలో ఉన్న రైతులు సంభ్రమాచ్చర్యాలకు గురౌతున్నారు ఈ నూతన కొంగజాతిపక్షులు పొలాల్లో నెలపైన, గగన వీధుల్లో తిరుగుతూ ,ఎగురుతూ కీలకీల రావాలుచేస్తూ రైతులను,ప్రజలను మురిపిస్తున్నాయి. ఈ కొంగజాతిపక్షులు ఆస్ట్రేలియా కు చెందిన పెయింటెడ్ స్టార్క్ (ఎర్ర కాళ్ళ కొంగల ) జాతికి చెందినవని అటవీశాఖ అధికారులు గుర్తించారు . ఎర్ర కాళ్ళ కొంగలు ఆస్ట్రేలియా నుంచి మన దేశానికి ఏడాదికొకసారి సంతానోత్పత్తి కోసం వస్తాయని నీటి వనరులు, ఆహారలభ్యత , మంచి వాతావరణం గల ప్రాంతాలకు కొంగలు వస్తుంటాయి వాటి సంతానోత్పత్తి కోసం వేల కిలోమీటర్లు దాటి వస్తాయి. రంగురంగుల రెక్కలు పొడుగాటి ఎర్రని ముక్కు పెద్ద శరీరం పెద్ద కళ్ళతో చూపరులకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయి ఈ పక్షులు స్పందనలు చేస్తాయి. అరుదైన పక్షులు మొట్టమొదటిసారిగా గిద్దలూరు పరిసరా ప్రాంతానికి రావడం ఇదే ప్రథమం. ఇదిలావుండగా గిద్దలూరు కు 15



కిలోమీటర్లు దూరంలో గల గౌతవరం గ్రామంలో ప్రతి ఏడాది డిసెంబర్ మాసంలో నైజీ రియా ప్రాంతం నుంచి కూడా కొంగలు తమ సంతానోత్పత్తి కోసం వస్తాయి ఇవి జూన్,జులై మాసాల్లో తిరిగి వాటి స్వదేశానికి వెళతాయి. సంతానోత్పత్తి జరిగిన తరువాత ఆహారం కోసం వేటకు వేటకువెళ్తాయి , పిల్లకు ఆహారం తెచ్చి వాటి నోటిలో పెట్టి అల్లారుముద్దుగా చూసుకుంటాయి . గ్రామంలో చింతచెట్ల ను ఆవాసంగా చేసుకొని జీవిస్తుంటాయి. గ్రామస్తులు కూడా ఆ పక్షుల ను జాగ్రత్తగా చూసుకుంటారు ,ఇతరులనేవారిని ఈ పక్షులను వేటాడకుండా జాగ్రత్త పడతారు , ఇది ఒక సెంటిమెంట్ గా గ్రామస్తులు భావిస్తారు , జూన్, జులై మాసాల వరకు గ్రామంలో ప్రజలను అలరింప చేస్తాయి అట్లే ఈ ఏడాది ఎర్ర కాళ్ళ కొంగలు గిద్దలూరు కు నూతనంగా చేరుకొని సందడి చేస్తున్నాయి, ఇవి ఇక్కడ ఎంత కాలం ఉంటాయో వేచి చూడాల్సిందే .



## మిర్చి పంటకి తెగుళ్లు..

# రైతుకు కన్నీళ్లు

### వైరస్ దెబ్బతో విలవిల

### చీడపీడల దాడితో దిక్కుతోచని స్థితితో తగ్గనున్న దిగుబడులు

### మిరప పంటకు ఆకుముడుత వ్యాప్తి

**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 14**

ఈ ఏడాది మంచి దిగుబడితో అధిక లాభాలు తెచ్చిపెడుతుందని ఆశించిన మిర్చి రైతులకు బొబ్బార వైరస్ తో అపార నష్టం తెచ్చిపెట్టింది.ఆకు ముడత తెగుళ్ళు కారణంగా పుల్లల చెరువు మండలంలో మిర్చి రైతుల కంట కన్నీరు కారుతోంది. గత ఏడాది ధరలు బాగా ఉండటంతో పుల్లల మండలంలో మిర్చిని విస్తారంగా సాగు చేశారు. మరికొద్ది రోజుల్లో కోతకు వచ్చి మంచి దిగుబడులు వస్తాయనుకున్న తరుణంలో ఇప్పుడిప్పుడే ప్రబళం అవుతున్న ఆకు ముడత తెగుళ్ళతో రైతులను కోలుకోలేని దెబ్బతీస్తుంది.తెగుళ్ళ దెబ్బకి బంకా చిన్న వెంకటయ్య రైతు తన ముడేకరాల మిరప పంటను ట్రాక్టర్ తో దున్నేస్తున్నా సంఘటన పుల్లల చెరువులో వెలుగు చూసింది. మిరప మొక్కలు పై తెగుళ్లు దాడి చేయడంతో దిగుబడులు గణనీయంగా తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఎన్ని మందులు కొట్టినా అదుపులోకి రాని తెగులు**

మిరప మొక్కలు బొబ్బర తెగుళ్ళు సోకి చెట్లు ఆకులు ముడుచుకుపోయి పసుపు రంగుగా మారి రాలిపోతున్నాయి.ఆకుముడత తెగులు నుంచి దక్కించుకునేందుకు రైతులు మార్కెట్లో ఉన్న మందులన్నింటినీ పిచికారీ చేస్తున్నారు. ఖర్చు పెరుగుతుందే కానీ తెగుళ్ల అదుపులోకి రావడంలేదు. ముడత పూర్తిగా నిర్మూలించే మందు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఎకరా మిరపకు కౌలు, దుక్కి,మిరపనారు,నాటుకూలి, అరకలు,కలుపు కూలి,ఎరువులు, పురుగుమందులు కలిపి ఎకరాకు 90వేల నుంచి లక్ష వరకు ఖర్చు చేశారు.

**తెగుళ్ల దెబ్బకు అదనంగా పెట్టుబడి**

అన్ని అనుకూలంగా ఉంటే ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేది. మిర్చి పంట ఆరు నెలల వరకు మూడు కాపులు ఇస్తుంది. అందులో 1, 2 కాపులో పచ్చి మిర్చి మీద క్వింటాకు 7వేల వరకు ఆదాయం వచ్చేది. మూడో కాపు ఎండు మిర్చికి క్వింటా ధర 18వేల వరకు లభిస్తుంది. వైరస్ కారణంగా తెగుళ్లు సోకడంతో పంటను దక్కించుకునేందుకు అదనంగా 30 నుంచి 50వేల వరకు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

**భారీగా తగ్గనున్న దిగుబడులు**

సాధారణంగా ఎకరాకు 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడులు రావాల్సి ఉండగా, ఈ తెగుళ్లతో 6, 7 క్వింటాలు కూడా దిగుబడులు రావని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆకు ముడత తెగుళ్ళు వచ్చిన పొలాలు రైతులు దున్నేస్తున్నారు.ప్రభుత్వమే ఆదుకుని నష్టపరిహారం అందించాలనీ రైతులు కోరుతున్నారు.

# మంచి పుస్తకం మంచి స్నేహితుడుతో సమానం

**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 14**







గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని,పుస్తకాల ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయని ఈ జ్ఞానం సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతీఒక్కరూ పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కోరారు. ఎందరో మహానుభావులు గ్రంథాలయాల్లోని పుస్తకాలను అధ్యయనం చేసి, ఉన్నత స్థానానికి చేరుకున్నారని, మహోన్నత పదవులను సంపాదించారని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా చెప్పారు. చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలను చదవడం ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయని, ప్రతీఒక్కరూ పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ గ్రంథాలయంలో సుమారు 6 లక్షల పైగా పుస్తకాలు అందుబాటులో వున్నాయని, పుస్తకాలు అందుబాటులో లేనివారు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పుస్తకాలు చదివే అలవాటును ఆసక్తిని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, మంచి పుస్తకం మంచి స్నేహితుడుతో సమానమన్నారు.గతంలో న్యూస్ పేపర్ చదవాలన్నా గ్రంథాలయాలకు వెళ్ళే వారని, నేడు గ్రంథాలయాలకు వచ్చే వారి సంఖ్య తగ్గిపోతున్నదన్నారు. పుస్తక పఠన చాలా ముఖ్యమన్నారు. ఏదైనా అంశాన్ని లోతుగా సవివరంగా తెలుసుకోవాలంటే పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి దశ నుండే పుస్తకాలను చదివే అలవాటును అలవార్చుకోవాలన్నారు. భావితరాలకు గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియచేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. రిటైర్డ్ డిప్యుటీ కలెక్టర్ పేరయ్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్ తదితరులు మాట్లాడుతూ, పుస్తకాలను చదవడం ద్వారా మంచి చెడుల విచక్షణ కలుగుతుందని అన్నారు. ప్రతీఏటా వారోత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రంథాలయాల ప్రాధాన్యత అందిరికీ తెలుస్తోందని అన్నారు. వివిధ రకాల పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా ఎన్నో సామాజిక అంశాలపట్ల అవగాహన కలుగుతుందన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ నేటి నుండి 20వ తేదీ వరకు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారం రోజుల పాటు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా జరుపుకోనున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బార్లకుంటలో 31 క్వార్టర్ల మద్యం స్వాధీనం



**బేస్తవారిపేట,పెన్ పవర్ నవంబర్ 14**

బేస్తవారిపేట మండలంలోని గలిజెరుగుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని లోని బార్లకుంట గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు ద్వారా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోని తీసుకొని 31 క్వాటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. అరెస్ట్ చేసిన వ్యక్తిని కోర్టులో హాజరు పరచనున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిని అదుపులోనికి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బేస్తవారిపేట మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు మరియు పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే ఆయా గ్రామ ప్రజలు తమకు సమాచారం అందించాలన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీంద్రారెడ్డి హెచ్చరించారు.

## ప్రజలపై అధిక ధరలకు వ్యతిరేకంగా సి.పి.ఎం ఆందోళన వినతి



**దొనకొండ నవంబర్ 14 పెన్ పవర్**

మండల కేంద్రంలోని తాహాశీల్దార్ ఆఫీసు వద్ద ప్రజాపోరు ప్రజలపై అధిక ధరలకు వ్యతిరేకంగా సిపియం ఆందోళన వినతి.

**డిమాండ్స్....**

1. విద్యుత్ వినియోగదారులపై 20వేల కోట్ల అదనపు చార్జీలు రద్దు చేయాలి. 2 . నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి. 3. ఉచిత ఇసుక విధానం అమలు చేయాలి. 4 .ప్రభుత్వ శాఖలలో ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి. 5 . నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి. 6. విశాఖ ఉక్కు ప్రవేటికరణ ఆపాలి. 7. రాజ్యాంగ వ్యతిరేక జమిలి ఎన్నికలు వద్దు. 8. మహిళలపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలి. 9. నూనెపై కేంద్ర ప్రభుత్వం విధించిన 24% ఎక్సైజ్ సుంఖాన్ని ఉపసాభరించుకోవాలి. 10. రైతుల పొలాలలో వాటర్ మొటర్లకు బిగించే స్మార్ట్ మీటర్లు పేదల గృహాలలో బిగించే స్మార్ట్ మీటర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలి. 11. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో 2000 కోట్లను కెటాయించాలి నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజి ఇచ్చివెంటనే ఆదుకోవాలి అని వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున రెడ్డి గారికి ఇవ్వటం జరిగినది, ఈ కార్యక్రమంలో దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య కుందుర్తి చిన్న నరసింహులు కోలా కిరణ్ కుమార్ మేళం ఉదయ్ కుమార్ కోండ ఫ్రాన్సిస్ ఇల్లురి రమణయ్య, పురుషోత్తం కాశయ్య జొన్నలగడ్డ ప్రసాద్ రావు, మేళం. సంతోష్ కుమార్, దారా కొండయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవ వేడుకలు



**కావలి పెన్ పవర్ నవంబర్ 14**

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గురువారం వెంగళరావు నగర్ లో ఉన్న ప్రభుత్వ గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి సునీత అధ్యక్షత ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిగా మాజీ ప్రధాని కీర్తిశేషులు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లుక్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవం నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులు యువత పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలని పేర్కొన్నారు. గ్రంథాలయాల విశిష్టతపై ప్రజలు పౌర సంస్థలు అవగాహన పెంచుకొని గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు యువత పోటీ పరీక్షలకు మరియు దేశభక్తిని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలును వినియోగించుకోవాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమ కాలం నుండి ప్రజలను చైతన్యపరుస్తూ సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని తెలిపారు. మాజీ ప్రధాని కీర్తిశేషులు జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పిజి సెంటర్ ఉపాధ్యాయురాలు మంజుల, సచివాలయం ఉద్యోగి సురేష్, విద్యార్థులు, చదువరులు పాఠకులు పాల్గొన్నారు.

# కరెంటు ట్రూ అఫ్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలి

### తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సీపీఎం డిమాండ్

### మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహణ -ఎమ్మార్వో, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత







**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 14:**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు ట్రూ ఆఫ్ చార్జీలు 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేయకుండా, ప్రభుత్వమే భరించాలని, సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నాడు గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుండి, తహశీల్దార్ కార్యాలయం వరకు, భారీ ర్యాలీ నిర్వహించారు, పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, ప్రజలు నిలదించారు. ర్యాలీ అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక హామీలు ఇచ్చాయి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు అమలు చేయకుండా, కార్పొరేట్ కనుసన్నలలో ప్రభుత్వాల నడవడం, ఇది పేదల ప్రభుత్వ కార్పొరేట్ల ప్రభుత్వాన్ని జీవి సూటిగా ప్రశ్నించారు. కరెంటు చార్జీలు పెంచబోము అని చెప్పిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన వెంటనే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేయటం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించి ప్రజలను మరల చీకటిలోకి నెట్టే పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టిన దగ్గర ప్రజలు పెద్ద ఎత్తున ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఉచిత ఇసుక అంటూనే, పెద్ద ఎత్తున ఇసుక దందా నడుస్తుందని ఆయన అన్నారు. అందరికీ ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గుడ్లూరు మండలంలో గత వారం రోజుల నుంచి సిపిఎం పార్టీ ఇంటింటా ప్రజా సమస్యలపై ప్రచార ఛాంపియన్ నిర్వహించిందని, ఈ సర్వేలో ప్రజలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పాలకవర్గాలు పరిష్కారం కోసం పూనుకోవడం లేదని, అందుకే సిపిఎం పార్టీ నవంబర్ 8 నుండి 14 వరకు, గుడ్లూరు చేమిడితిపాడు, చెంచిరెడ్డిపాలెం, మొగుళ్ళూరు, పూరేటిపల్లి, కొత్తపేట, ఎమ్మెస్సార్ గిరిజన కాలనీ, గంధర్వ గిరిజన కాలనీ, హైస్కూల్ సంఘంలో సర్వే నిర్వహించిందన్నారు. ఈ సర్వేలో గుర్తించిన 12 రకాల సమస్యలను స్థానిక తహశీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం రూపంలో అందజేయడం జరిగినదన్నారు. గుడ్లూరు మెయిన్ బజార్లో ఆక్రమణలు వెంటనే తొలగించాలని, ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో సర్వేనెంబర్ 832లో నివాసం ఉన్న వారికి పట్టాలు వెంటనే మంజూరు చేయాలని, చేమిడితిపాడు ఎస్సీ,ఎస్టీ కాలనీలలో 928లో నివాస ఉన్న వారికి పట్టాలు మంజూరు చేయాలని, గుడ్లూరు లోని గంధర్వ గిరిజన కాలనీ, హైస్కూల్ సంగంలో, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, గుడ్లూరు ఎం.ఎస్.ఆర్ కాలనీ ప్రజలకు, మొగుళ్లూరు గ్రామానికి, మంచినీరు సరఫరా చేయాలని, చేమిడిదపాడు ఎలికేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, కొత్తపేట పంట కాలువ పూడికతీత పనులు చేపట్టి 150 ఎకరాలకు సాగునీరు అందించాలని, గంధర్వ గిరిజన కాలనీకి స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని, రేషన్ కార్డులు పెన్షన్, ఆధార్ కార్డులు అందరికీ ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన అధికారులు దశలవారీగా సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, వర్ధినేని సిద్దయ్య, పూసల పాలయ్య, దామా కృష్ణయ్య, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, కొప్పులు నారాయణ, సుంకర విజయలక్ష్మి, పాలకీర్తి నాగేశ్వరరావు, దాసరి సీతారాం, చేవూరి రాజగోపాల్, కొమరగిరి నాగేశ్వరరావు, మహిళలు, పాలకుర్తి కోటమ్మ, పొట్లూరి కోటమ్మ, మంగమ్మ, విజయ, వెంకమ్మ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు





**పెన్ పవర్, కంభం నవంబర్ 14**

బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా కంభం మండలం తురిమెల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గురువారం జరిగిన బాలోత్సవ్ బంగారు బాల్యం కార్యక్రమం ను ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవల భాస్కర్ నాయుడు అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిథిగా ఎస్ ఎం సి చైర్మన్ జ్యోతి పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ నేటి బాలల దినోత్సవ వేడుకలు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినం సందర్భంగా ఈ వేడుకలు జరుగునని బాలలకు ఆటలు ఆడటం పాటలు పాడటం కార్యక్రమాలు నిర్వహించారు.బహుమతులు అందజేశారు. లార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి చిట్లూరి ఏలీయా మాట్లాడుతూ కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు బాల్యం కార్యక్రమం ,బాలల బంగారు భవిష్యత్ నూరు శాతం సాధించడం కొరకు ఏర్పాటు చేయబడినది బాల్యం అనేది ప్రతిఒక్క బాల బాలికలు తెలుసుకోవాలని, అనుభవించాలని, ఆనందించాలని బంగారు బాల్యాన్ని ఆస్వాదించాలని, అందులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా సాధ్యం అయ్యేలా ప్రణాళిక నిర్వహణ లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలుత విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చెపించారు,అనంతరం జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్న దానం గొప్పది

### సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ముత్తు ముల కృష్ణ కిషోర్

### అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**



గిద్దలూరు పట్టణంలోని శ్రీ సాయి బాబా మందిరంలో కార్తీకమాసం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వామి వారి వస్త్రం సుమ ర్పించి వేదాశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా సాయి మందిరంలో భక్తులకు అన్నప్రాసాదం ఏర్పాటు చేయగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కృష్ణ కిషోర్ ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాతూ దానాల్లోకెల్ల అన్న దసనం ఎంతో గొప్పదన్నారు , భక్తులు ముందుకు వచ్చి అన్న ప్రాసాదం వితరణకు పూను కోవటం అభినందించదగ్గ విషయమన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ టిడిపినాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

# అయ్యప్ప స్వామి దేవస్థానంలో గణపతి హోమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**పెన్ పవర్ పామూరు నవంబర్ 14**

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో గురువారం గణపతి హోమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) ఆదేశానుసారం దేవస్థానం ప్రధాన అర్చకులు చెమట కార్తీక్ స్వామి వేదమంత్రాలతో గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ శనివారం ప్రారంభం కానున్న అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం గణపతి హోమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి వెంకటరాజ దంపతులు, రాచూరి సురేష్ దంపతులు, కావిటి వెంకటసుబ్బయ్య, ఓగూరి నరసింహ రావు, కంబాల రోశయ్య, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఎఱ్ఱాప్రగడ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం

### తొలుత బాలల దినోత్సవం నిర్వహణ

### ముఖ్య అతిధిగా పాల్గొన్న సర్పంచ్ శంకర్





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 14**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న ఎఱ్ఱాప్రగడ గ్రంథాలయం నందు గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వారోత్సవాలకు స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ విచ్చేసి వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా చాచా నెహ్రూ 136వ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అలాగే గ్రామంలోని విద్యావంతులు గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.ఎన్. ప్రసాద్, ఉపాధ్యాయులు హరిబాబు, శ్రావణి మరియు పాఠకులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో డ్యాన్స్ మరియు పాటలు పాడించుట వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివర్లో విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచి ధన్యవాదములు తెలుపుతూ వీడ్కోలు పలకటమైనదని గ్రంధపాలకులు తెలియజేశారు.

## చెట్టును ఢీకొన్న ట్రావెల్స్ బస్సు- డ్రైవర్ కు స్వల్ప గాయాలు

### ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

**బేస్తవారిపేట, పెన్ పవర్ నవంబర్ 14**

హైదరాబాదు నుండి గిద్దలూరు కు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కి చెందిన బస్సు కు పెను ప్రమాదం తప్పిన సంఘటన గురువారం తెల్ల వారు జామున జరిగింది. వివరాల్లో కెళ్తే మురళీకృష్ణ ట్రావెల్స్ కు చెందిన బస్సు గిద్దలూరు వెళ్తూ మార్గమధ్యంలోనిబెస్తవారిపేట సమీపంలోని ఒం దుట్ల బస్టాండ్ దగ్గరలో ఎదురుగా వస్తున్న పాల వ్యాన్ ను తప్పిం చబోయిన డ్రైవర్ రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘ టనలో బస్సు డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో ప్రమాదాన్ని గమనిం చిన స్థానికులు బస్సు డ్రైవర్ ను వైద్య చికిత్సలు నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. బెస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా బాలల దినోత్సవం







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

పట్టణంలోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. నెహ్రూకు బాలలు అంటే చాలా ఇష్టమని అందుకే తన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని తెలిపారు. అంతకుముందు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు బిస్కెట్లు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బెజవాడ నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ , డీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోసాని వ్యాఖ్యలను ఖండించిన స్కందపురి జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

టివి 5 అధినేత, టీటీడీ దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడుపై పోసాని కృష్ణ మురళి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని స్కందపురి జర్నలిస్టుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కంచర్ల మల్లికార్జున, అధ్యక్షులు ఉప్పుటూరి మాధవరావు, ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ, ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, భీమన ప్రసాద్ , సుదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి కాకమాని మాధవరావు, సహాయ కార్యదర్శులు బొమ్మల ధర్మయ్య, కామేపల్లి రమణయ్య, బోయళ్ల మురళి, కంచర్ల మాల్యాద్రి, అధికార ప్రతినిధులు, దాసరి శివసాగర్, బి మనోహర్, పశుపులేటి శ్రీనివాస్ లు తీవ్రంగా ఖండించారు. పోసాని కృష్ణ మురళి పై చట్ట పరమైనచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు చైర్మన్‌లను నియమించాలి

*రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలకు ఎస్సీ, ఎస్టీ డీఎస్పీలను లను నియమించాలి*

*దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్*



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

ఎస్సీ, ఎస్టీ కమిషన్ లకు జ్యూడిషియల్ పవర్ కల్పించి చైర్మన్ లను నియమించాలని కూటమి ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. గురువారం కందుకూరు వచ్చిన నీలం నాగేంద్రం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 5 నెలలు అయినా ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ లకు చైర్మన్ లను నియమించలేదన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎస్సీ ఎస్టీ లకు జరిగిన దాడులకు కేసులు పెట్టటం లేదన్నారు. ఒకవేళ ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టినా స్థానిక డీఎస్పీ లను ఎమ్మెల్యే ల కనుసన్నల్లో ఫాల్స్ గా రెఫెర్ చేస్తున్నారన్నారు. మరికొంతమంది కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. కానీ స్థానిక కూటమి నాయకులపై గత ప్రభుత్వం లో సోషల్ మీడియా లో పెట్టిన పోస్టుల పై ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నరన్నారు. ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న ప్రతిపక్షాల రాజకీయ నాయకులపై ఎస్సీ, ఎస్టీకేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల్లో సుప్రీం కోర్టు ఎటువంటి విచారణ లేకుండా పిర్యాదు నమోదు చెయ్యాలని ఆదేశించినా పోలీస్ లు అమలు చేయట్లేదన్నారు. ఇటీవల ప్రకాశం జిల్లా టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కారుమంచి గ్రామంలో దళిత విద్యార్థినిపై అగ్రకులానికి చెందిన కేశవులు అనే ఉపాధ్యాయుడు చేస్తే ఆ కీచకుడుని కూటమి ప్రభుత్వ ఖాకి అధికారులు కాపాడటానికి ఖాకి డ్రామా ఆడారన్నారు. ఈనెల 7వ తేదీన దళిత బాలికపై లైంగిక దాడి జరిపితే దళిత ఉపాధ్యాయుడి పేరు తెరపైకి తీసుకువచ్చి పోలీస్ స్టేషన్ కు కూడా తీసుకువెళ్లారన్నారు. స్థానిక వైద్యులు బాలికపై లైంగిక దాడి జరిగిందని సర్టిఫికేట్ ఇచ్చిన టంగుటూరు ఎస్సై కేసు కట్టలేదన్నారు. కేసును పక్కదారి పట్టించడానికి బాలిక పెన్సిల్ తో దళిత బాలికపై పొడిచిందని ఖాకి కట్టుకథ సింగరాయకొండ సిఐ ప్రచారం చేశారన్నారు. దళిత బాలికను బలవంతంగా పోలీసులు తీసుకెళ్లి ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో ఉంచి బంధువుల్ని ఎవ్వరిని నాయకుల్ని కలవకుండా మూడు రోజులు కేసు కట్టకుండా అగ్రకుల కీచకుడికి పచ్చ గొడుగు పట్టారన్నారు. తమ ఆందోళనతో మూడవరోజు ఫోక్సో ఆక్ట్ కింద కేసు కట్టి మంగళవారం బుధవారం గురువారం మంగళవారం అరెస్టు చూపించారన్నారు. గత్యంతరం లేక అరెస్టు చూపించారన్నారు. నాలుగేళ్ల క్రితం సోషల్ మీడియాలో సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ విమర్శించాడని రాష్ట్రవ్యాప్తంగా ఫోటో ప్రభుత్వం కూటమీ ప్రభుత్వం కేసులు పెడుతుందన్నారు. ఐ టి చట్టానికి ఉన్న విలువ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ చట్టానికి లేదా? అని నీలం నాగేంద్రం మండిపడ్డారు. అందుకే ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలుకై గతంలో ఉన్నట్టు ప్రతి జిల్లాకు ఇద్దరు ఎస్సీ ఎస్టీ డి.ఎస్.పి లను వెంటనే నియమించాలన్నారు. వర్గీకరణ అమలుకు కమిషన్ వేస్తాను అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు వెంటనే చైర్మన్ లను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కాకుమాను రవి, రాజు, హరి తదితర నాయకులు ఉన్నారు.

# మహిళలకు పుట్టినిల్లు టిడిపి

**అసెంబ్లీ విప్ గా ఎన్నికైన యనమల దివ్యకు శుభాకాంక్షలు**

**పట్టణ టిడిపి కార్యదర్శి ముచ్చు శ్రీను**





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14:**

మహిళలకు టిడిపి పుట్టినిల్లు వంటిదని కందుకూరు పట్టణ టిడిపి కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు రావు యాదవ్ అన్నారు. నూతన అసెంబ్లీ విప్ గా ఎన్నికైన తుని ఎమ్మెల్యే యనమల దివ్య యాదవ్ కి ఆయన ఓ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజా సంక్షేమానికి, ముఖ్యంగా మహిళాభివృద్ధి పెద్దపీట వేసారని అన్నారు. ఎన్టిఆర్ హయాంలో ఆస్తిలో ఆడబిడ్డకు సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. మహిళలు రాజకీయాల్లోకి వచ్చే విధంగా ప్రోత్సహించారని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక డ్వాక్రా సంఘాలను ప్రోత్సహించి, ఆర్థికంగా, రాజకీయంగా ప్రోత్సహించారని అన్నారు. ఇళ్ల స్థలాలు, రైతు బజారు, ఇసుక రీచ్ లు కూడా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చారని పేర్కొన్నారు. ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తూ ఆయన పాలనలో 8,9,10 తరగతుల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారన్నారు. 33శాతం రిజర్వేషన్లతో రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించరని తెలిపారు. నూతనంగా అసెంబ్లీ విప్ గా కీలకమైన పదవిని దక్కించుకున్న యనమల దివ్య తనకు వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ముచ్చు శ్రీనివాసరావు కోరారు.

# భావి భారత అభివృద్ధికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి నెహ్రూ

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా**





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం నవంబర్14**

భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135 వ జయంతి ని పురస్కరించుకొని స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్రం కోసం తొమ్మిది సార్లు జైలు కెళ్లి సుదీర్ఘ కాలం పాటు జైలు జీవితం గడిపి ఈ దేశ స్వాతంత్ర ఉద్యమం కోసం తన ఆస్తుల ను సర్వస్వం ఈ దేశం కోసం అర్పించి న మహా త్యాగశీలి జవహర్ లాల్ నెహ్రూ అని ఆయన కొనియాడారు.స్వాతంత్రం అనంతరం రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలకు పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ అని ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కొనసాగిస్తారని సైదా అన్నారు. నెహ్రూ జయంతి ని పురష్కరించు కొని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం పేరుతో ఘనంగా ఆయన జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఈ దేశంలో ఉన్న 142 కోట్ల మంది ప్రజలు ఆనందోత్స వాలతో జరుపుకుంటారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు, బి.ఆర్. గౌస్, పాలపర్తి విజేశ్ రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డి, లు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రూ భారతదేశ సమైక్యతను, సమగ్రతను కాపాడటం కోసం ఎన్నో త్యాగాలు చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకెళ్లాలని వారుఅని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శీను, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది గోరంట్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకబ్, ఫైనం మధు, రాయపాటి గిడ్విన్, ప్రసాద్ , కరీం భాష, జోసెఫ్, షేక్ వలి, మొహిద్దిన్, శేఖర్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లాంగ్ జంప్‌లో ప్రకాశం విద్యార్థిని సౌజన్యకు ప్రథమ స్థానం



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

జేఎన్టీయూకే పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీల అంతర కళాశాల బాలుర-బాలికల అథ్లెటిక్స్ విభాగం పోటీలలో తమ విద్యార్థిని సౌజన్య లాంగ్ జంప్ లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ తరఫున జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసేందుకు ఈ పోటీలను నిర్వహించారు. అథ్లెటిక్స్ లో తమ విద్యార్థిని సౌజన్య లాంగ్ జంప్ లో ప్రథమ స్థానాన్ని 100 మీటర్ల రన్నింగ్ రేసులో నాలుగో వ స్థానంలో నిలిచింది. 15,16 తేదీలలో జరగబోయే కబాడీ సెంట్రల్ జోన్ పోటీలకు సంబదించిన టీమ్ లో కూడా సౌజన్య ఒక ప్లేయర్ గాఉందని కాలేజీ అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్ మీరావలి, పి.డి రవికుమార్ తెలిపారు.

## శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం





**కందుకూరు పెన్ పవర్ నవంబర్ 14**

పట్టణంలోని శ్రీ గాయత్రీ ఒలంపియాడ్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణారావు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. నెహ్రూకు పిల్లలు అంటే ఎంతో ప్రీతీ అని అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా దేశమంతా జరుపుకుంటారని తెలిపారు. నెహ్రూ దేశానికి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందన్నారు. విద్య ద్వారానే విప్లవాత్మక మార్పులు వస్తాయని అన్నారు. పిల్లలు నెహ్రూ వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భరద్వాజ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా చంద్రిక, ప్రధాన ఉపాధ్యాయురాలు నీలు కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివసాయిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

పట్టణంలోని శ్రీ శివసాయి స్కూలు నందు బాలల దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ ఓరుగంటి శివరామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేశనాయకుల వేషధారణతో ముఖ్యంగా నెహ్రూ వేషధారణ విద్యార్థులను ఆకర్షించింది. ఈ సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివరామయ్య, ప్రిన్సిపాల్ పువ్వాడి శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు





**పీసీపల్లి పెన్ పవర్ నవంబర్ 14**

నేటి బాలలే రేపటి పౌరులని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. గురువారం స్థానిక పెద్ద చెర్లోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు బంగారు బాలోత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం, నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. భారత దేశం తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం దాంతో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారని పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన నమ్మాడని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. అవగాహన బంగారు బాలోత్సవ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయని అందరూ సహక రించి బంగారు బాల్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బంగారు బాల్యం కొరకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ కార్డులను సకాలంలో పూర్తి చేయాలి

**ఎంఇఓ ఎం.గోవర్ధన్**



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 14**

విద్యాసంస్థల్లో విద్యార్థులకు సంబంధించి ఆధార్ తరహా అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్) ఐడీ జనరేషన్‌ను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా సకాలంలో పూర్తి చేయాలని ఎంఇఓ ఎం.గోవర్ధన్ తెలిపారు. వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి కార్డ్ అని కూడా పిలువబడే ఈ ఆపార్ కార్డును విద్యార్థులందరికీ త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని సాలిపేట గ్రామంలో ఉన్న ఎం.పీ.పీ పాఠశాలను ఎంఇఓ గురువారం సందర్శించారు. ఎంఇఓ గోవర్ధన్ మాట్లాడుతూ వర్షం కురుస్తున్నప్పటికి 27కు గానూ, 21 మంది పిల్లలు హాజరు అయినారని, 21 మంది మిడ్ డే మీల్స్ ను తీసిసుకోవడం జరిగిందన్నారు. ఈ స్కూలు నందు 23 మందికి ఆపార్ పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. అనంతరంచిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్.రమణరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యాన్ని పిల్లలకు ఎంఇఓ గోవర్ధన్ వివరించారు. చివరగా పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 14**

అయ్యవారిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు . ముందుగా పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజు ని భారతదేశమంతట బాలల దినోత్సవం జరుపుకోవడం అనేది ఒక ఆనవాయితీ అన్నారు . నెహ్రూ మొదటి ప్రధానమంత్రిగా ఈ దేశానికి సేవలందించి అనేక సంస్కరణలు ప్రాజెక్టులు విద్యారంగ సంస్థలు కట్టించి ప్రజలకి ఎంతో మేలు చేసినటువంటి వ్యక్తి అని అన్నారు. నెహ్రూ గురించి మనం గొప్పగా చెప్పుకోవచ్చునని 1889వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రములోని అలహాబాద్ లో ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినటువంటి నెహ్రూ గచిన్నతనము లో నుండి చాలా చురుగ్గా అనేక పాఠశాలలో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం కోసమో త్రినిధి క్రేం బ్రిడ్జి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదివారని తెలిపారు. భారతదేశంలో ఉండే స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని అనేకసార్లు జైలు కూడా వెళ్లి, స్వాతంత్రకాంక్ష తరగిలించాడన్నారు. భారతదేశానికి మొదటి ప్రధానమంత్రిగా తన సేవలందించినటువంటి వ్యక్తి అన్నారు. 17 సంవత్సరాల పాటు ఈ దేశానికి ప్రధానమంత్రిగా ప్రజలకు సేవలు అందించినటువంటి వారుగా మనము ఆయన గురించి గొప్పగా చెప్పుకో వచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, సీనియర్ ఉపాధ్యాయులు పద్మప్రియ ,రజిత, అలాగే ప్రసన్న మేడం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యం

**గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు -గ్రామాల అభివృద్ధి ప్రణాళికను అన్ని శాఖల అధికారులు రూపొందించాలి.**

**అన్ని శాఖల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం -ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుని గ్రామాల అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలి.**

**కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**







**కొమరోలు పెన్ పవర్ నవంబరు 14**

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ,దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్ల గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. కొమరోలు లోని మండల పరిషత్ సమావేశపు హాలులో గురువారం గ్రామాల అభివృద్ధి ప్రణాళిక, మండల అభివృద్ధి ప్రణాళిక పై ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులు ,సిబ్బందికి ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఎంపీడీవో మస్తాన్వలి అధ్యక్షత వహించగా, మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య, జడ్పిటిసి సభ్యులు సారే వెంకటనాయుడు, ఈ ఓ ఆర్ డి డి బ్రహ్మయ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా బాలల దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినప్పుడే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15 ఆర్థిక సంఘం నిధులు తదితర నిధులు విడుదలవుతాయన్నారు. అందువల్ల మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు సహకారంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. గత ఏడాది చేపట్టిన పనులకు అయిన ఖర్చు, ఈ ఏడాది చేపట్టనున్న పనులకు అయ్యే ఖర్చులు వివరాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటిని జియో టాపింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేసిందని, అందువల్ల జియో టాపింగ్ కార్యక్రమాలు ఈనెల 15 తేదీల్లోపు పూర్తి చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శులు ,గ్రామ సచివాలయ సిబ్బందిని కోరారు. ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్రం దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ,గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు కనీస సౌకర్యాలు ,మౌలిక సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత అధికారులు ,ప్రజాప్రతినిధులపై ఉన్నదని పేర్కొన్నారు ,ముఖ్యంగా తాగునీరు ,పచ్చదనం విద్య, మాత శిశు సంరక్షణ, మహిళాభ్యుదయం ,పేదరిక నిర్మూలన ,అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆమె కోరారు. జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని అన్నారు. అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు పొందేందుకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను అన్ని శాఖల ఉద్యోగులు ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని రూపొందించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించేందుకు ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులకు కొన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవటం ఏమిటని వెంకట్ నాయుడు ప్రశ్నించారు. అలాగే సర్పంచులు కూడా శిక్షణా తరగతులు హాజరై ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, నీటిపారుదల శాఖ పూర్తిగా వెనుకబడి ఉన్నదని అన్నారు. మండలంలోని చెరువులను అభివృద్ధి చేయాలని, తెగిపోయిన సప్లై ఛానల్లకు మరమ్మత్తులు చేసి రైతులకు సహకరించాలని ఆయన కోరారు .కొమరోలు చెందిన దామెర్ల చెరువు సప్లై ఛానల్ తెగిపోయి ఉన్నాయని ,అందువల్ల వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువుల్లోనికి నీరు చేర్చడం లేదని ఆయన చెప్పారు .అందువల్ల నీటిపారుదల శాఖ అధికారులు సత్వర చర్యలు తీసుకొని చెరువుల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య మాట్లాడుతూ శిక్షణ తరగతులకు హాజరు కావాలని మండలంలోని సర్పంచులు అందరికీ పంచాయతీ కార్యదర్శులు స్వయంగా ఆహ్వానించాలని అంతేకాక ఫోన్ ద్వారా కూడా తెలియజేశారని అయినప్పటికీ వారు హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు. శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ శిక్షణా తరగతులలో నేర్చుకున్న అంశాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి అధికారులు సిబ్బంది సమర్పించే అభివృద్ధి ప్రణాళిక పై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని మరువరాదని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాసిం సాహెబ్, కొమరోలు, అల్లినగరం నల్లగుంట్ల ,తాటిచెర్ల ఎంపీటీసీలు షేక్ సుభాని ,జే వెంకటరమణ, సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి ,కామూరి శ్రీనివాసరెడ్డి ఏపీవో మహాలక్ష్మి దేవి, ఏటీఎం రంగనాయకులు, పంచాయితీ రాజ్ ఏ ఈ ఈరయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, పలు శాఖల అధికారులు, సిబ్బంది గ్రామ సచివాలయాల కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మహిళను ఒంగోలుకు తరలించిన అధికారులు

**మహిళా శిశు సంక్షేమ శాఖ తీరుపై ప్రజల ప్రశంసలు**



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 14**

పొదిలి లో గురువారం నాడు ఒక అనాధ మహిళ తన కూతురితో రోడ్డుపై ఉండటం పలువురిని కలచివేసింది ఈ సంఘటన పట్ల వివిధ శాఖల అధికారులు కూడా సకాలంలో స్పందించారు పొదిలిలో సోషల్ మీడియా ద్వారా పట్టణంలోని శివాలయం వద్ద ఒక అనాధ మహిళ తన నాలుగేళ్ల పాపతో ఉండే పరిస్థితిని వైరల్ అయింది దీంతో పొదిలిలోని మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో పాటు, స్థానిక పోలీసులు మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు అక్కడికి చేరుకుని ఆ మహిళను ఆమె కూతురితో సహా పోలీస్ స్టేషన్ తరలించారు అక్కడ ఆ మహిళ దీనగాధను కనుగొన్న అధికారులు ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మహిళను ఆమె కూతురుతో సహా సురక్షితమైన ఒంగోలు లోని సఖి వన్ స్టాప్ సెంటర్ కు తరలించారు అంతకుముందు మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనాధ మహిళ కు కొంత నగదు, ఆహార పానీయాలు అందించారు ఈ సందర్భంగా పొదిలి మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ సుభాషిని మాట్లాడుతూ అనాధ మహిళ విషయం తమ దృష్టికి రాగానే, పొదిలి సిడిపిఓ ఆదేశాల మేరకు సకాలంలో స్పందించామని, ఆమెను ఒంగోలు సఖి వన్ స్టాప్ కు తరలించడం జరిగిందని చెప్పారు ఏది ఏమైనా ఒక అనాధ మహిళ పట్ల వివిధ శాఖల అధికారులు స్పందించిన తీరు ను ప్రజలు అభినందిస్తున్నారు.

# పోయిన ఫోన్‌ని పట్టుకొని భాదితుడికి అప్పగించిన ఎస్సై శివ బసవరాజు




**త్రిపురాంతకం పెన్ పవర్ నవంబర్ 14**

ప్రజలు వ్యక్తిగత పనులలో ఉండి మొబైల్ ఫోన్ ను వివిధ ప్రాంతాల్లో మర్చిపోవడం లేదా ఇతర కారణాల వల్ల వారి యొక్క మొబైల్ ఫోను పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు పడేవారని, దాని కారణంగా కొంత మంది ప్రజలు ఫోను పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోతున్నారనే భావనతో ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఒక కార్యాచరణ రూపొందించి, ఫిర్యాదుకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేసినారు.ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు తెలిసిన అటువంటి ఫిర్యాదులను పోలీసులు తక్షణమే స్వీకరించి చేధించేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇకపై ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫారం ఫిల్ చేసి రిసెప్షన్ కౌంటర్ లో ఇవ్వాలి. ప్రతిగా ఆ ఫిర్యాదుదారునికి ఫిర్యాదు స్వీకరించినట్లుగా రసీదు ఇవ్వబడుతుంది. అనంతరం పోలీసులు ఆ ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ఆ వివరాలను ఐటి కోర్ టీంకు పంపడం జరుగుతుంది. ఐటి కోర్ లో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అప్లికేషన్స్ ద్వార ఎప్పటికప్పుడు మొబైల్ ఫోనును ట్రేస్ చెయ్యడం జరుగుతుంది. దీని ద్వారా భాదితులకు వారి ఫోన్ తిరిగి లభించడం జరుగుతుంది, త్రిపురాంతకం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి ముందుంటుందనీ ఎస్ఐ శివబసవరాజు అన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో. తహసిల్దార్ ఎం అంజనేయ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ వెంకట దాస్ మండల విద్యాశాఖ అధికారులు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బోర్డు మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు 5000 రూపాయలు పాఠశాలకు బహుకరించారు. వీటిని తరగతికి ఇద్దరు విద్యార్థుల చొప్పున 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 చొప్పున పంపినిచేశారు. మానవతా అధ్యక్షుడు శివారెడ్డి తన సతీమణి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విద్యార్థిని ,విద్యార్థులకు పెన్నులు బహుకరించగా. మానవత ట్రెజరర్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు 500 రూపాయల విలువైన బహుమతులు అందజేశారు టీచర్ తనుగొండ రంగస్వామి 520 రూపాయలతో పిల్లలకు బహుమతులు పంపినిచేశారు.

# సరస్వతి విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని, మేడసాని, కాకొల్లు



**పెన్ పవర్ పామూరు నవంబర్ 14**

కాకొల్లు వారి పల్లె గ్రామంలోని జడ్పీ హైస్కూలు లో నూతనంగా సరస్వతి విగ్రహాన్ని గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని సరస్వతి విగ్రహ ప్రతిష్టాప కర్త మేడసాని రమణయ్య సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడసాని రమణయ్య ను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల భాస్కర్, ఉపాధ్యాయులు, మేడసాని సుబ్బారావు, సిహెచ్ మాల్యాద్రి, సురేష్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కాకొల్లు వెంకటరత్నం, మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, డాక్టర్ కాకొల్లు శ్రీనివాస రావు (యు ఎస్ ఏ) టీచర్ మేడసాని సుబ్బారావు, రిటైర్డ్ టీచర్ సంజీవరెడ్డి మాల కొండయ్య, పావులూరి లక్ష్మీనారాయణ, దుగ్గినేని వెంకట్, రాయవరపు కొండలరావు, తదితరులు మేడసాని రమణయ్య ను అభినందించారు.

# బాలల దినోత్సవం కార్యక్రమంలో వేడుకలు

**విద్య కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు**

**పెన్ పవర్ పామూరు నవంబర్ 14**

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి మీ వాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. భారత తపాళా శాఖ ప్రతి సంవత్సరం ఈ రోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుంది అని అన్నారు. అనంతరం దాతల సహకారంతోటి బోయల నారాయణరెడ్డి , వరికుటి చిరంజీవి , తన సొంత నిధులతో 700 మంది విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, విద్యా కమిటీ మెంబర్ బొప్పూరి రాజేష్ , ప్రధానం ఉపాధ్యాయులు రామస్వామి, కొండలరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# బాల బాలికల హక్కుల సంరక్షణ అందరి బాధ్యత

## కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో ఘనంగా బంగారు బాల్యం ,బాలల దినోత్సవం వేడుకలు.

## బాల్య వివాహాలను అరికట్టాలి -బాల బాలికలందరు గొప్ప విద్యావంతులు కావాలి.

## బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.









**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 14**

బాల బాలికల హక్కుల పరిరక్షణకు అందరూ సమిష్టిక కృషి చేయాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. గురువారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ,బంగారు బాల్యం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు .ఆ కార్యక్రమాలకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ర కాశయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి ,మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య, జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ,ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం ,ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య ,ఏపిఎం రంగనాయకులు ,ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత కుమారి, తాటిచెర్ల నల్లగుంట్ల ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసరెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి ,కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు గా పాల్గొన్నారు .ఆ సందర్భంగా వారు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించగా, ఆ పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల కుమార్ బంగారు బాల్యం కార్యక్రమం ప్రతిజ్ఞను చదివి అందరితో పలికించారు .అనంతరం ప్రధానోపాధ్యాయులు కాశయ్య మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులని ,విద్యార్థులందరూ చక్కగా చదువుకొని గొప్ప భవిష్యత్తును అలవర్చుకోవాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ బాల్య వివాహాలను రూపు మాపాలని ,తల్లిదండ్రులు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని అన్నారు. మానసిక పరిపక్వత చెందిన తర్వాతనే వివాహం జరిగితే వారి భవిష్యత్తు బంగారు మయం కాగలదని అన్నారు .తమ భవిష్యత్తు కు సంబంధించిన విషయాలలో ఏవైనా అన్యాయాలు జరిగితే వెంటనే ఉపాధ్యాయులు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని వారి సహకారం పొందాలని ఆయన కోరారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ యువకులతో పాటు యువతులకు కూడా ప్రభుత్వాలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తున్నారని, అందువల్ల బాలికలు కూడా తమ చదువులను అర్ధాంతరంగా ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని కోరారు .ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ పాఠశాలల్లో బాల బాలికలకు నైతిక విలువలతో కూడిన విద్యను బోధించాలని వారి భవిష్యత్త తీర్చిదిద్దాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టవలసిన అవసరం అందరిపై ఉన్నదని బాల్యవివాహాలను వలన బాలికల భవిష్యత్తు అంధకారం అవుతుందని పేర్కొన్నారు. జడ్పిటిసి వెంకట నాయుడు మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిన్న పిల్లలంటే ఎనలేని ప్రేమ అని ,రాజకీయంగా ఆయన ఎంత బిజీగా ఉంటున్నప్పటికీ తీరిక సమయాలలో చిన్న పిల్లలతో ముచ్చటిస్తూ వారితో గడిపే వారిని, అందువల్లనే జవహర్లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలు దేశభక్తి సమాజసేవ తదితర మంచి గుణాలను అలవర్చుకొని భావి భారత పౌరులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు . కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో బాల దినోత్సవ వేడుకలు బంగారు బాల్యం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయని బంగారుపాళ్యం కార్యక్రమాలను ఈనెల 14 తేదీ నుండి ఏడు రోజులపాటు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. బాలబాలికలందరికి బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ, బాల్యవివాహాల నిరోధక చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, బాలికలు కూడా అవసరమైన సమయంలో పోలీసుల సహకారం తీసుకోవాలని అన్నారు .త్వరలో తాను అన్ని పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తానని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత కుమారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో మూడు సంవత్సరాల వయసులో ఉన్న బాల బాలికలను చేర్చుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామని ,వారికి ఆటపాటలతో విద్యను బోధించడమే కాకుండా పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బాల్య వివాహాల కు గురి అయ్యే బాలికలు ఆయా గ్రామాలలో ని అంగన్వాడీ టీచర్లు ఆయాలకు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సమాచారం అందించి బాల్యవివాహాలను నిర్వహించేందుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విశ్వరూపం, నిర్మల కుమార్, రహమత్ ,ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్, నరసింహారావు, ప్రభుత్వం హై స్కూల్ సిబ్బంది ,వెలుగు కార్యాలయం సిసిలు వై మోష, జక్కుల స్వప్న, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎ.రాంబాబుకు అభినందనలు.....







**సింగరాయకొండ,పెన్ పవర్ నవంబర్ 14....**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ పంచాయితీ లోని మల్లికార్జున నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న అర్రిబోయిన రాంబాబుకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలియ జేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడం,ఉపాధ్యాయులకు శిక్షకు లుగానే కాక అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవటం విద్యాశాఖ కే గర్వకారణం అని పలువురు అభినందనలు తెలియజేశారు.అభినందనలు తెలిపిన వారిలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్ కుమార్,ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళి, జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ మర్రిబోయిన శ్రీనివాసులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాద్యాయులు రాంబాబుకు అభినందనలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధిలో

# భాగస్వాములు కావాలి



**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 14**

గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపిడివో వసంతరావు నాయక్ తెలిపారు.మండల కేంద్రమైన పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికల పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది.శిక్షణా కార్యక్రమానికి ఎంపిపి కందుల వెంకటయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో వసంతరావు నాయక్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందితే మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వస్తుందన్నారు.రీ సోర్స్ పర్సన్లు గ్రామ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏసీ దానం,ఈ ఓఆర్డీ శ్రీనివాస్, ఏపీఎం ఓంకటయ్య, ఎంపిటిసిలు, సచివాలయసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల రీసోర్స్ కో-ఆర్డినేటర్ శామ్యూల్ పాల్గొన్నారు.

# అత్తారింటి వేదింపులు తాళలేక పోలీసులను ఆశ్రయించిన మహిళ

**పలమనేరు నవంబరు 14,(పెన్ పవర్)**



అత్తారింటి వేదింపులు తాళలేక పలమనేరు పోలీసులను ఆశ్రయించి తనభర్త నుండీ విముక్తి ప్రసాదించి తనతో బాటు పిల్లలను కూడా రక్షించాలని బాధితురాలు జ్యోష్ణవి కోరింది. ఈమేరకు బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ.. తవణంపల్లె మండలం శెట్టిపల్లె గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు గోపితో 2019వ సంవత్సరం జూన్ 21వతేదీన నా తల్లిదండ్రులు ఆనంద,సుజాతల మీదుగా కాణిపాకం లోని సి.బి.ఎన్ కళ్యాణ మండపం నందు లాంఛనంగా వివాహం జరిపించినారు.వివాహ సమయంలో ఇరువురు కి సుమారు 5లక్షల యాభైవేల రూపాయల బంగారు, వెండినగలు మా తల్లిదండ్రులు ఇచ్చారు.వివాహం జరిగిన 3సంవత్సరాల వరకు అత్తవారింట్లో మా కాపురం బాగానే జరిగింది.మా కాపురానికి గుర్తుగా ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు.తరువాత చిత్తూరులో ఒక బాడుగ ఇంటిలోకి వచ్చి 1నెలరోజులు ఉండగా నా భర్త మనస్సులో నాపై ఏదో అనవసరంగా అనుమానం పెట్టుకొని వేధించి నిత్యం దూషిస్తూ కొట్టేవాడు. దీంతో వేదన భరించలేక పిల్లలతో పలమనేరు లోని మా తల్లిదండ్రుల ఇంటికి వచ్చేసాను.అలా వచ్చినాకూడా తన భర్త అత్తామామలు మరియు ఆడబిడ్డ కలిసి నన్ను మానసికంగా వేదిస్తూ నన్ను ఆత్మహత్య చేసుకునే స్థితికి కూడా తీసుకుని వచ్చారు.ఈ విషయంపై ఆగస్టు నెలలో పలమనేరు పోలీసులకు ఫిర్యాదు చేయగా అధికారులు మాఇద్దరినీ సర్దుబాటు చేసి పంపించారు.కానీ నాభర్తలో ఎటువంటి మార్పు రాకపోగా అత్తమామ,ఆడబిడ్డ వేదింపులు మరింత ఎక్కువ అయ్యాయి. దాంతో ఏమి చెయ్యాలో పాలుపోక నా కుమారుడు, కుమార్తెలను తీసుకుని తిరిగి పుట్టింటికి చేరుకొని ఇక్కడ తలదాచుకొన్నాను.అయితే నా భర్త దౌర్జన్యంగా నావద్ద నుండీ కుమారున్ని తీసుకొని వెళ్ళాడు. ఇపుడు నాకు,నా పిల్లలకు అత్తవారింటి నుండీ ప్రాణహాని ఉంది.కావున వారి నుండీ నాకు రక్షణ కావాలని,అలాగే వారిని పిలిపించి నాకు న్యాయం చేయాలని ఆమె పోలీసులను వేడుకొన్నారు.

## పుస్తకాల గదికాదు

# మస్తిష్కం నింపే గని



**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 14**

నేటి పోటి ప్రపపంచంలో విధ్యార్థిని విధ్యార్థులకు గ్రంథాలయం ఎంతగానో తోడ్పడుతుందని,గ్రంథాలయం అంటే పుస్తకాల గది కాదని మస్తిష్కంలో ఎన్నో విషయాలను తెలిపే గని అని యం ఈ ఓ పి ,ఆంజనేయులు అన్నారు.గురువారం 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ ఆద్వర్యంలో నిర్వహించారు.ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు చాచానెహ్రూ కు చిన్నారులంటే ఎంతో ఇష్టమని,ఆయన చిన్నారులను గులాభి పువ్వులతో పోలుస్తారని అన్నారు.బాలలదినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విధ్యార్థినీ విధ్యార్థులకు చిత్రలేఖనం పోటిలను నిర్వహించారు.ఈ చిత్రలేఖనం పోటిలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఉపాధ్యాయులువెంకటేశ్వర్లు, రోషయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు,డిగ్రికళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు,తదితరులు పాల్గోన్నారు.

# బీజేపీ క్రియా శీలక సభ్యత్వం సమావేశం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**

జాతీయ నాయకత్వ పిలుపు మేరకు పార్టీ సభ్యత్వాలు 18 కోట్లకు చేరువ కావడం ,ఇంత వరకు ప్రపంచము లో ఇంత భారీగా సభ్యత్వాలు అయిన సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు పార్టీ నిర్దేశించిన విధంగా సభ్యత్వం తో పాటు గా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయటం లో ఎంతో ఉత్సహంగా పనిచేయడం ఆనందంగా ఉంది అని జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ పేర్కొన్నారు గురువారం సభ్యత్వ నమోదు పై ప్రత్యేక ఈకార్యక్రమ నిర్వహించి సభ్యత్వ నమోదులో విశేష కృషి చేసిన కార్యకర్తలను అభినందిచారు ఈకార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల ,సీనియర్ నాయకులు చంద్ర మోహన్ ,సీనియర్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గ్రంధాలయ వారోత్సవాలు

## బాలల దినోత్సవం జాతీయ జండా ఆవిష్కరణ







**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**

గిద్దలూరు శాఖ గ్రంధాలయం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవా లను గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ వారోత్సవాలను ఈనెల 20 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు . గురువారం నాడు ప్రారంభ వేడుకలను బాలల దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి ప్రార్ధన గీతము ఆలాపనతో ప్రారంభమైనది.భారత మొదటి ప్రధాన మంత్రి జవహరలాల్ నెహ్రు (చాచా)చిత్ర పటముకు పూలమాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రిటైర్డ్ ఎంఇఓ ఎం రామచంద్రారెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించి వందన చేశారు జనవిజ్ఞాన వేదిక నాయకులు పి.స్వరూప రెడ్డి నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు ,పాతాళ నాగేశర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ శివపురం ఆంజనేయులు , గ్రామం పెద్దలు, పాఠకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమునకు అధ్యక్షత వహించిన గ్రంథపాలకురాలు ఎన్ ఎం ప్రసన్న కుమారి ఈ వారోత్సవాలలో జరుగు వివిధ కార్యక్రమల్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు బి రామిరెడ్డి, పి వై రామిరెడ్డి , ప్రవీణ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు పెద్దఎత్తున పాఠకులు , ప్రజలు పాల్గొన్నారు.

## వైద్యశాలకు

# వీల్ చైర్ల బహూకరణ

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**

గిద్దలూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తండ్రి దప్పిలి ఈశ్వర్ రెడ్డి జ్ఞాపకార్థం రెండు వీల్ చైర్లను ఏరియా వైద్యశాల ఆర్ఎంఓ డాక్టర్ కడప రమణారెడ్డికి గురువారం ఆయన బహూకరించారు ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టామని భవిష్యత్తులో పేద ప్రజల కొరకు పేద రోగుల కొరకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు ఆర్ ఎం ఓ డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ వైద్యశాలకు వీల్ చైర్స్ బహూకరించడం అభినందనీయమని ఈ సందర్భంగా దాతలను అభినందిస్తున్నామన్నారు.



## పొదిలిలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



పొదిలి, పెన్ పవర్ నవంబర్ 14

పొదిలిలో గురువారం నాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పునస్కరించుకొని పట్టణంలోని సౌత్ స్కూల్ లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు మొదట గా పాఠశాలలో ఏర్పాటు చేసిన జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పలువురు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు అలాగే భారతదేశానికి నెహ్రూ చేసిన సేవలను, ఆయనకు పిల్లల పట్ల గల మమకారాన్ని వివరించారు అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు అలాగే పాఠశాల విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా కార్యదర్శి కె యల్లమందారెడ్డి, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి బండి అశోక్, డైరెక్టర్లు శ్రావణి వెంకటేశ్వర్లు, తానికొండ వెంకట్రావు, డాక్టర్ మనీ, జి శ్రీనివాసులు, మేడ నరసింహారావు, బాజీ కరిముల్లా తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**జిల్లా డిఆర్ డి ఎ. వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర స్పష్టం**



పొదిలి, పెన్ పవర్ నవంబర్ 14

రాష్ట్రంలోని ప్రతి పేద మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా డిఆర్ డి ఎ, వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ టి వసుంధర చెప్పారు గురువారం నాడు పొదిలిలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొదిలి, కొనకనమిట్ల మండలాల పరిధిలోని వన్ స్టాప్ ఫెసిలిటీ బి డి ఎస్ పి, బీటీసీ లు, డి టి ఈ లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా వెలుగు జిల్లా డైరెక్టర్ వసుంధర మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులోని మహిళలకు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని, ఇందుకోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపాలని సూచించారు డ్వాక్రా గ్రూపులోని పేద మహిళలు స్వశక్తితో వ్యాపా రాలు నిర్వహించడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించుకోవాలని ఆమె ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పొదిలి వెలుగు ఏపీఎం గోపాలకృష్ణ, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, లక్ష్మీ రెడ్డి, నాగభూషణం, డి టి ఈ కృష్ణారెడ్డి, పొదిలి మండల సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహ రూన్నిసా, కొనకన మెట్ల మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బంగారు బాల్యం -ప్రతిజ్ఞ



దొనకొండ నవంబర్ 14 పెన్ పవర్

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల నందు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించినారు బంగారు బాల్యం ప్రతిజ్ఞ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిం చినారు నెహ్రూ యొక్క జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేసినారు అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినారు స్వీట్లు పంచినారు ఈ కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాసు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి సర్పంచి యానాదిరావు మృతికి నివాళి

పొన్నూరు పెన్ పవర్ నవంబర్ 14

మండలంలోని మామిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ జాలాది యానాది రావు గుండెపోటుతో మరణించారు. ఆ విషయం తెలుసుకుని వారి భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పొన్నూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తజఅంబటి మురళీకృష్ణ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



# బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో బి. సురేష్, ఎంఇఓ కరుణ కుమారి ఎంపీపీ గంగసాని లక్ష్మి





పెన్ పవర్ పామూరు నవంబర్ 14

నేటి బాలలే రేపటి పౌరులని ఎంపీపీ గంగసాని లక్ష్మీ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు గురువారం స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి గంగసాని. లక్ష్మి,ఎంపీడీవో బి. సురేష్, ఎంఈఓ కరుణ కుమారి లు మాట్లాడుతూ బాలల దినోత్సవ వేడుకలు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. నెహ్రూ కు బాలలంటే అమితమైన ప్రేమను పంచే వారని అన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీమతి తమీమ్ అన్సారియా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారం రోజుల చేపట్టే కార్యక్రమాలు వివరించారు. బంగారు బాల్యం కార్యక్రమం ,బాలల బంగారు భవిష్యత్ నూటికి నూరు శాతం సాధించడం కొరకు ఏర్పాటు చేయబడినది,బాల్యం అనేది ప్రతిఒక్క బాల బాలికలు తెలుసుకోవాలని, అనుభవించాలని, ఆనందించాలని, బంగారు బాల్యాన్ని ఆస్వాదించాలని, అందులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, బంగారు బాల్యం కార్యక్రమం సాధ్యం అయ్యేలా ప్రణాళిక నిర్వహణ లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. బాలల హక్కులు, చేయి చేయి కలుపుదాం -బంగారు బాల్యాన్ని అందిద్దాం అని విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి బాల్య వివాహ రహిత, బాల్య కార్మిక రహిత ప్రకాశం ను చేసుకుందామని విద్యార్థిని ల చేత ప్రతిజ్ఞ చెపించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి కెవెల్. శ్రీనివాస రావు, అంగన్వాడి సూపర్వైజర్ లు గోళ్ల. పద్మజ, పార్వతి ,వెలుగు ఏపీఎం విద్యాసాగర్ పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, నాగేశ్వరరావు ఇండ్ల.హరి నారాయణ, సర్పంచులు, ఎంపిటిసిలు, డిజిటల్ అసిస్టెంట్లు, వివో ఏలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరు సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం ఎదుట సి.పి.ఎం నాయకుల నిరసన

పలమనేరు నవంబరు 14,(పెన్ పవర్):

పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు సి.పి.ఎం.పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షుడిగా రాజా పాల్గొనగా సి.పి.ఎం పట్టణకార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ .. ఈనెల నవంబరు 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రజాపోరు కార్యక్రమాన్ని ఆరు రోజులుగా ప్రజా సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపామన్నారు. విద్యుత్తుపై ఇరవై వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపడాన్ని సిపిఎం నాయకులుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక అమలు చేయాలని రోజు రోజుకి నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుకుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, విశాఖ ఉక్కుని ప్రైవేటీకరణ చేయరాదన్నారు.కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు చేసి సాధించి 32 మంది ప్రాణత్యాగం చేసి కాపాడిన ఉక్కుపరిశ్రమని ప్రైవేటీ కరణ చేయరాదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడైనా ఆ నిర్ణయాన్ని మానుకోవాలని లేకపోతే



రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. మహిళలపై మైనార్టీలపై దళితులపై దాడులు రోజురోజుకీ ఎక్కువగా అవుతుందిని, కాబట్టి ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం వెంటనే వీటిని అరికట్టాలని, ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజా, జయంతి,హరి, ధనమ్మ,రత్నమ్మ,కైరున్నిసా,శాంతమ్మ, రమేష్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరులో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా



కావలి పెన్ పవర్ నవంబర్ 14

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పోరు కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏవో సూర్యనారాయణ సింగ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రజా పోరు కార్యక్రమం పట్టణంలో వారం రోజులపాటు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు ఈ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీల పేరుతో 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపుతుందని గతంలో తెలుగుదేశం పార్టీ విద్యుత్ చార్జీల పెంపుకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకమని చెప్పిన తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ విధానాలననే అమలు చేస్తున్నదని ఉచిత ఇసుకను ఇస్తానని చెప్పి ఇప్పటికి ఇసుక అందుబాటులోకి రాలేదని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీనివలన ప్రజలు కొన్ని తినలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రజలపై ఇలా భారాలు మోపడం ఎంతవరకు న్యాయమన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా రకరకాల పేరుతో ప్రజలపై బారాలు మోపడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఈ విధానాలకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలకాలన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నదని సామాన్యులపై భారాలు మోపి పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే విధానాలను ఈ పాలకులు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వాలు ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అంతేకాకుండా పట్టణంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వర్షం పడితే రోడ్లపై నీళ్లు ప్రవహిస్తూ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్లు, డ్రైనేజి నిర్మానాలు వెంటనే చేపట్టాలని పెంచిన కరెంటు చార్జీలను, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని ఉచిత ఇసుకను అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. వెంకయ్య, పి. తిరుపాలు పట్టణ కమిటీ సభ్యులు వై. కృష్ణమోహన్, జి. మధుసూదన్ రావు, బి. కృష్ణయ్య తో పాటు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పుస్తక పఠనమే సంజీవని...

**పుస్తక పఠనం ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుంది**

**ఇంటర్నెట్ అభివృద్ధి చెందిన ఈకాలంలో పుస్తకము చేతిలో ఉంటే మంచి గౌరవం దక్కుతుంది**

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు. పి స్వరూప రెడ్డి....**



గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14

పుస్తకాలు, పుస్తక కేంద్రాలు ప్రజా చైతన్యానికి దీపిక లాంటివని. పుస్తకాలు చదవడం అంటే గత చరిత్రను గుర్తుంచుకోవడమే. పుస్తక పఠనం ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని, మనసులో చెలరేగే సంఘర్షణను నివారించవచ్చు అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి అన్నారు. శాఖ గ్రంథాలయంలో జరిగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెవివి రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ పుస్తక పఠనము అనేది ఒక వ్యసనములా ఉంటే మంచిదన్నారు. ఇతర అనేక వ్యసనాల వల్ల ఆరోగ్యం పాడైతే, ఈ వ్యసనం వల్ల మెదడు మరింత చురుగ్గా తయారవుతుందన్నారు. ఇంటర్నెట్ అభివృద్ధి చెందిన ఈ కాలంలో పుస్తకము చేతిలో ఉంటే మంచి గౌరవం దక్కుతుందన్నారు. పుస్తకాలు చదివితేనే సమాజాన్ని చదివినట్లన్నారు. పుస్తకాలు భూత,భవిష్యత్తు, వర్తమాన కాలాలకు మధ్య వారదులన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే సమాజంలో ఉత్తమ వ్యక్తిత్వం గల వారిగా తీర్చిదిద్దేది పుస్తకాలే. ఆనాటి తాళపత్రాల నుండి నేటి డిజిటల్ ఇ-బుక్స్ వరకు పుస్తక రూపం మారుతున్న వాటి అంతిమ లక్ష్యం విజ్ఞానాన్ని అందించడమేనన్నారు నేటి తరానికి కూడా పుస్తకాల అవసరాన్ని చాటి చెప్పడంలోను, వారిని చైతన్యవంతులుగా ముందుకు నడిపించడంలో పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గాలి, నీరు, సూర్యచంద్రుల కాంతి ఎంత సులభంగా, సహజ సిద్ధంగా అందరికి అందుతుందో విజ్ఞానం కూడా అలాగే అందాలి అన్నారు. చైతన్యాన్ని కలిగించే విజ్ఞానాన్ని అందరికీ అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. గ్రంథాలయాలను కంప్యూటరీకరణ చేసి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ శివ పురం ఆంజనేయులు మాట్లాడుతూ చదవడం అనే మంచి లక్షణం ద్వారా సమాజంలో మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. మంచి పుస్తకాలు, మంచి మిత్రులు మనిషికి సిరిసంపదలన్నారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిన పుస్తక పఠనం యొక్క ప్రాధాన్యత ఎప్పటికి తగ్గిపోదన్నారు. ఆధునిక భారత రూపశిల్పి, మొట్టమొదటి మన ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎన్. ఎం. ప్రసన్నకుమారి, రిటైర్డ్ ఎంఈఓ ఎం రామచంద్రారెడ్డి, విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు జి రవీంద్రనాథ్ రెడ్డి, ఎం రంగయ్య, ఎం.వి.భాస్కర్ రెడ్డి, డి బాల వెంకట రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బి రామిరెడ్డి, పి.వి.రామిరెడ్డి, ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రవీణ్ కుమార్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14

అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గురువారం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం సంఘంగా స్థానిక శాసనసభ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ని కలిసి అంగన్వాడి వర్కర్లు వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణకుమారి , ఏ మున్నా మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, ఐసిడిఎస్ ను బలోపితం చేసేందుకు బడ్జెట్ పెంచాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేటి అమలు ,రాష్ట్రాలలో ఉన్న అన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లగా అప్ గ్రేడ్ చెయ్యాలని ,హెల్పర్లకు పదోన్నతులు కల్పించాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయడం అంగన్వాడి పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని ,అన్ని యాప్ల కలిపి ఒకే యాపు చేయాలని ,ఈ కేవైస్ చిన్నపిల్లలు ఫేస్ రిజర్వేషన్ విధానాలు రద్దు చేయాలని, మెనూ చార్జీలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు దేవమ్మ, మల్లీశ్వరి ,విజయ, సూర్య కుమారి, వరలక్ష్మి, రవణమ్మ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరి రక్షించాలి

**ఎంపిడివో వసంతరావు నాయక్**





పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 14

బాలల హక్కులను పరిరక్షించాల్సిన భాద్యత అందరిపై ఉందని ఎంపిడివో వసంతరావు నాయక్ అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చెరువులోని కెజిబివి పాఠశాలలో బంగారు బాలోత్సవాలు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిడివో వసంతరావు నాయక్ మాట్లాడుతూ,బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా బాలికలు తక్కులను సద్వినియోగం చేసుకోవాల న్నారు. బాలికలు విద్యతోపాటు ఆరోగ్యంగా ఉండాలన్నారు. పౌష్టికా హారాన్ని ఎక్కువగా వాడాలని అన్నారు.విద్యార్థినిలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.బాల్య వివాహం చట్ట విరుద్ధమని,నేరమన్నారు.చిన్న తనంలో వివాహం చేయడంవలన ఆరోగ్య పరంగా అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.బాలల హక్కులు 54 రకాలుగా ఉన్నాయని,వీటిని పొందుపరిచి నాలుగు హక్కులుగా ఏర్పాటు చేశారని జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు,భాగస్వామ్య హక్కు, అభివృద్ధి చెందే హక్కులని తెలిపారు.బంగారు బాలోత్సవాలు కార్యక్రమం ఏడు రోజులపాటు జరుగుతుందని ఆయన తెలిపారు.బంగారు బాలోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కెజిబివి పాఠశాల నుండి ఆర్టీసీ బస్ స్టాండ్ వరకు ర్యాలీ,మానవహారం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో ఇందిరా ప్రసాద్,వెలుగు ఏపీఎం వెంకటయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి,ఈ ఓఆర్డీ శ్రీనివాస్,స్వచ్ఛ భారత్ మండల రీసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్,ఏపీవో శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి లక్ష్మీ నరసింహస్వామి, ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్సులు, ఉపాధ్యాయినిలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుచున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలి





**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 14**

స్వేచ్ఛాయుత వాతావరణంలో మెరుగైన మౌలిక సదుపాయాలతో ఆరోగ్యంగా చక్కగా చదువుకునేలా జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమాన్ని చేపట్టి ఈ రోజు నుండి వారం రోజుల పాటు బంగారు బాలోత్సవాలు జిల్లా వ్యాప్తంగా జరుపుకోనున్నట్లు ప్రతి విద్యార్థి, విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కలలను సాకారం చేసుకోవడానికి కష్టపడాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానికి బండ్ల మిట్ట బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి,విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా లో 0 నుండి 18 వయస్సు గల పిల్లలందరూ ముఖ్యంగా బాలికలు ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కలలను సాకారం చేసుకోవడానికి కష్టపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్నదన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని కనీసం డిగ్రీ వరకు చదువుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే చదువుతో పాటు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొవాలన్నారు. అందుకు ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుచున్న అంశాలపై అవగాహన పెంపొందించుకొవాలన్నారు. అందుకు గాను ప్రతి రోజు న్యూస్ పేపర్ ను పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులు కాలాన్ని వృధా చేయకూడదని,గడిచిన కాలం తిరిగి రాదని,ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, పాటశాల ప్రదానోపాధ్యాయురాలు కృష్ణ కుమారి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలులోని బాల సదనంను సందర్శించి బాల సదనంలో వుంటున్న పిల్లలతో మమేకమై వారి యోగ క్షేమాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పిడి మాధురి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి దినేష్ కుమార్,బాల సదనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశీలించిన.. మున్సిపల్ చైర్మన్,అధికారులు..






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 14**

మాజీ మంత్రి మన శాసనసభ్యులు .పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ లో భాగంగా స్థానిక నరసరావు పేట రోడ్డు లోని పోలిరెడ్డి పాలెం, వద్ద ఉన్నటువంటి కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్స్ ను గురువారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని,మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు,మున్సిపల్ డిఈ రహీమ్, ఏఈ శ్రీనివాస్ లు పరిశీలించారు, తదుపరి పట్టణ ప్రజలకు ఉపయోగపడేలా త్వరితిగతిన పనులు పూర్తి చేయుట జరుగుతుందని అక్కడి స్థానికులకు తెలిపారు.

## దేవరాజు హత్య కేసును ఛేదించిన రూరల్ పోలీసులు



**పొన్నూరు పెన్ పవర్ నవంబర్14**

పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో ఈ నెల 9వ తేదీన హత్యకు గురైన దేవరాజు కేసును పొన్నూరు రూరల్ పోలీసులు ఛేదించారు. ముద్దాయిలను అరెస్టు చేసిన నేపథ్యంలో రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ జనార్దన్ రావు హత్యకు గల కారణాలను వెల్లడించారు. గ్రామానికి చెందిన ఓ మహిళతో చనువుగా ఉంటున్న నేపథ్యంలో ఆమె భర్త ఆగ్రహానికి గురై దేవరాజును చంపించేందుకు కుట్ర చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు యువకులకు డబ్బు ఆశ చూపడంతో వారు దేవరాజు పై దాడి చేసి హత్య చేశారు. ముద్దాయిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరిచినట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ కోటేశ్వరరావు ఎస్సై కిరణ్ బాబు పాల్గొన్నారు.

## నేటి బాలలు రేపటి పౌరులు

### బాల్య వివాహాలను అరికట్టాలి



**త్రిపురాంతకం పెన్ పవర్ నవంబర్ 14**

త్రిపురాంతకం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా బంగారు బాల్యం ,బాలల దినోత్సవం వేడుకలు. జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినరు. ఈ సందర్భంగా ఎంపీడీవో, రాజ్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులని ,విద్యార్థులందరూ చక్కగా చదువుకొని గొప్ప భవిష్యత్తును అలవర్చుకోవాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. బాల్య వివాహాలను రూపు మాపాలని ,తల్లిదండ్రులు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని అన్నారు. మానసిక పరిపక్వత చెందిన తర్వాతనే వివాహం జరిగితే వారి భవిష్యత్తు బంగారు మయం కాగలదని అన్నారు .తమ భవిష్యత్తు కు సంబంధించిన విషయాలలో ఏవైనా అన్యాయాలు జరిగితే వెంటనే ఉపాధ్యాయులు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని వారి సహకారం పొందాలని ఆయన కోరారు. తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువకులతో పాటు యువతులకు కూడా ప్రభుత్వాలు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తున్నారని, అందువల్ల బాలికలు కూడా తమ చదువులను అర్థాంతరంగా ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ తులసి నాయక్, ఈ పి ఓ ఆర్ డి రామసుబ్బయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర...

### వైసీపీ ఇసుకాసురుల దందాతో ప్రభుత్వానికి తలవంపులు

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 14:**

ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండగా వైసీపీకి చెందిన ఇసుక అక్రమార్కులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఐదేళ్లు ఇష్టారీతిన అక్రమాలకు పాల్పడిన ఇసుకాసురులు కొత్త ప్రభుత్వంలోనూ ఇసుక దందా కొనసాగిస్తున్నారని, దీంతో ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో అక్రమ వ్యాపారంతో ఇప్పుడూ అదే పనిలో ఉన్నారని, . మొన్నటి వరకు వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఇసుక దందా సాగించినవారు ఇప్పుడు తెర వెనుక చక్రం తిప్పుతున్నారని ఆరోపించారు. అనేక ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో ఇసుక మాఫియాను నడిపించిన నేతలే నేటికీ అదే రీతిలో దందా నడిపిస్తూ కూటమి ప్రభుత్వానికి తలవంపులు తెస్తున్నారని మండి పడ్డారు. ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర..బీ ఇసుకను ఉచితంగా అందించటానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంటే అక్రమార్కులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి గుత్తేదారులు గండి కొట్టారు. నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం ఎడ్ల బండ్లలో, ట్రాక్టర్లలో ఇసుక ఉచితంగా తీసుకెళ్లొచ్చని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. ఇందుకు తగిన నిబంధనలను జారీ చేసిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం వినియోగదారులు దోపిడీకి గురికాకూడదు. .. ప్రజాప్రతినిధులు, వారి బంధువులు, అనుచరులు ఇసుక విషయంలో జోక్యం వద్దు.. ప్రభుత్వానికి అప్రతిష్ఠ రాకూడదు.... సామాన్యులకు ఉచిత ఇసుక అందాలి. ...నిర్మాణదారులకు లబ్ధి చేకూరాలి. .. కూలీలకు పుష్కలంగా పనులు ఉండాలని మార్గనిర్దేశం చేసినా కింది స్థాయి అధికారులు, సిబ్బందిలో మార్పు రాలేదన్నారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక పాలసీ అభాసు పాలవుతుందన్నారు. అధికారులు కలగ చేసుకొని ఉచిత ఇసుక విధానం సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు.

## ఘనంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 14:**

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని భావించి ఆచరణాత్మకం చేసిన భారత భాగ్య విధాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని రిటైర్డు సుబేదార్ మేజర్ కేతావతు మంత్రు నాయక్ అన్నారు.నేడు స్వతంత్ర భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి కార్యక్రమం పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇంటూరి భవాని వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట రిటైర్డ్ సుబేదార్ మేజర్ కేతావతు మంత్రు నాయక్, పల్నాడు జిల్లా కాంగ్రెస్ బి.సి సెల్ అధ్యక్షుడు ఆకవరపు పూర్ణచంద్రరావు, బి.సి నాయకులు మేకపోతుల రవి, మైనారిటీ నాయకులు హాజీ షేక్ సలాం, షేక్ నస్రుద్దీన్, షేక్ బాజీలు పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ముఖ్య అతిథి మంత్రు నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటు రక్షణ రంగ పాటవాన్ని పెంపొందించి సైనికులలో మనో ధైర్యాన్ని నింపిన దేశ రక్షకుడు జవహర్లాల్ నెహ్రూ అని అన్నారు. మరో ముఖ్య అతిథి నియోజకవర్గ ఇన్చార్జి రాధాకృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం లో సుదీర్ఘ కాలం జైలు శిక్ష అనుభవించిన దేశభక్తుడు నెహ్రూ అని అన్నారు. స్వతంత్ర భారత ప్రభుత్వ ఏర్పాటు మరియు నిర్వహణ కోసం 192 కోట్ల రూపాయలతో పాటు స్వంత భవనాలు, భూములు దానం చేసిన అపర దాన కర్ణుడు జవహర్లాల్ నెహ్రూ అని ఆస్తులుతో పాటు ప్రాణాలు కూడా త్యాగం చేసిన గాంధీ నెహ్రూ కుటుంబాన్ని విమర్శించే అర్హత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శులు హాజీ షేక్ సలాం షేక్ నస్రుద్దీన్ లు జిల్లా కాంగ్రెస్ బి.సి విభాగం అధ్యక్షుడు ఆకవరపు పూర్ణచంద్రరావు, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు, యస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ,బిసి విభాగం నాయకులు మేకపోతుల రవి ఉప్పాల బాబు వల్లెపు సుబ్బారావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వప్న కుమార్ భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు మంగళగిరి శ్రీనివాసరావు చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షుడు షేక్ ఖాజా బుడే కోవూరు రాజా నాగండ్ల భరత్ కుమార్ కేతావతు సాంబశివ నాయక్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చిన మహానేత జవహర్లాల్ నెహ్రూ

**కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హైస్కూల్లో ఘనంగా నిర్వహించిన బాలల దినోత్సవం బంగారు బాల్యం కార్యక్రమాలు**

**జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎస్ బి ఎన్ ఆర్ ఎం విద్యాసంస్థల అధినేత బంధుగుల నారాయణరెడ్డి.**

**కేక్ కట్ చేసి విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు.**










**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 14**

భారతదేశ తొలి ప్రధానిగా పదవి చేపట్టి ఆ పదవికి వన్నె తెచ్చిన మహానేత పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ఎస్ బి ఎన్ ఆర్ ఎం విద్యాసంస్థల అధినేత బంధువుల నారాయణరెడ్డి పేర్కొన్నారు గురువారం కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు బంగారు బాల్యం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధుగుల సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, విద్యాసంస్థల అధినేత బంధుగుల నారాయణరెడ్డ ,ఎస్ ఎల్ వి సొసైటీ చైర్మన్ బంధుగుల వెంకటరెడ్డి, ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ బంధుగుల రేవతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బంగారు బాల్యం కార్యక్రమానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, జవహర్లాల్ నెహ్రూ స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించారని, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు నడిపారని ,అనేక పర్యాయాలు జైలు జీవితం గడపవలసి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ ఆయన దేశ స్వాతంత్రమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగారని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి దేశభక్తి పోరాటపాటిమతో బ్రిటిష్ వాళ్ళను ఎదిరించి దేశానికి స్వాతంత్రాన్ని సాధించారని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రానంతరం నెహ్రు తొలి ప్రధానిగా పదవి చేపట్టి దేశ అభివృద్ధికి ,దేశ సమగ్రతకు ఎంతో కృషి చేశారని ,అంతేగాక భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుములలా సాటి చెప్పిన గొప్ప నాయకుడని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కూడా నెహ్రూ చూపిన బాటలో నడుస్తూ ,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు .ఆ కార్యక్రమంలో విద్యార్థి నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతుల అందించి స్వీట్లు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బంధుగుల రేవతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చార్లెస్ కాన్వెంట్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 14**

బాలలకు ప్రేమను, సంరక్షణను, నాణ్యమైన విద్యను ఇవ్వటమే బాలల దినోత్సవ ముఖ్య ఉద్దేశమని సెయింట్ చార్లెస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్. మేరీ విమలా అన్నారు. గురువారం ఘనంగా పాఠశాల నందు బాలల దినోత్సవం నిర్వహించారు. బాలల దినోత్సవం ఒక వేడుక కాదని, సమాజంలో పిల్లల ప్రాముఖ్యతను చెప్పే సందర్భం అని,స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ప్రధానిగా పనిచేసిన ఘనత పండిట్ జవహర్లాల్ నెహ్రూ దని పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్.సుందరి అన్నారు. భారతదేశంలో పిల్లల అభివృద్ధికి వారి సంక్షేమానికి నెహ్రూ విశేష కృషి చేశారని, బాలలంటే నెహ్రూ కి ఎంతో ప్రేమని, అందుకే పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచేవారు అని ఒక్కొక్క ఉపాధ్యాయులు నెహ్రూ గొప్పతనం, బాలల ప్రాముఖ్యత విషయాల గురించి కొనియాడారు. సీనియర్ ఉపాధ్యాయులు బ్రహ్మం చాచా నెహ్రూ వేషధారణ ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఉపాధ్యాయులు షేక్.జాఫర్, అంజయ్య, సుబ్బారావు, దుర్గాప్రసాద్, ఆనంద్,మనీ, అరుణ, సహచర ప్రైమరీ మరియు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛభారత్





**సింగరాయకొండ, పెన్ పవర్ నవంబర్ 14**

సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు బాల బాలికలకు పరిసరాల పరిశుభ్రత పైన, మరుగుదొడ్ల వాడకం పైన, చేతులు శుభ్రం చేసుకోవడం మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాల పైన అవగాహన కల్పించడం జరిగింది అలాగే బంగారు భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయడం మరియు ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పద్మజ , స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ చిమట సుధాకర్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు ఘన సన్మానం.



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 14**

గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ ను గురువార నిర్వహించి ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత అయిన డాక్టర్ పిచ్చయ్య సేవలను ప్రశంసించి దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. అవార్డు గ్రహీత పిచ్చయ్య మాట్లాడుతూ... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లె తన జీవితంలో మర్చిపోలేని మైలురాయని తాను ఈ పాఠశాలలోనే పనిచేస్తూ 2019లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా, 2024లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందానని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని ఘన సత్కారం చేశారు.

## కస్తూర్బా గాంధీ బాలల దినోత్సవ వేడుకలు

**పెన్ పవర్ పామూరు నవంబర్ 14**

పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు గురువారం బాలల దినోత్సవం కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు . జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు కటకం సజన మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. భారత తపాళా శాఖ ప్రతి సంవత్సరం ఈ రోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఆర్ఆర్‌కు అభినందనలు తెలిపిన ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గురువారం శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎంపికైన రఘురామకృష్ణంరాజుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

## పోసానిపై ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు




**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 14**

కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ప్రముఖ సినీ నటుడు రచయిత పోసాని మురళీకృష్ణ పై కందుకూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అభియోగంతో ఈ పిర్యాదును కందుకూరు పట్టణ ఎస్ఐ సాంబశివయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ ప్రసాదు, ముచ్చు శ్రీనివాసులు, చుండూరి శ్రీను,పొడపాటి మహేష్ తదితరులు ఉన్నారు.

## టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్





**దొనకొండ నవంబర్ 14 పెన్ పవర్**

మండల కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక గౌతమి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ కళాశాల అడ్మిన్ నాని నిర్వహించారు. ఈ చెస్ టోర్నమెంట్ కు టౌన్ లో ఉన్న ప్రతి హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ ల నుండి ప్రతి స్కూలు , కాలేజ్ ల నుండి ఇద్దరు చొప్పున చెస్ క్రీడాకారులు స్టూడెంట్స్ మొత్తం 14 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫైనల్ గేమ్లో శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీ విద్యార్థి పవన్, స్థానిక జడ్పీ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థి వెంకట లక్ష్మీనారాయణ రావు పోటీ పడగా వారిలో జడ్పీ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థి వెంకట లక్ష్మీనారాయణ రావు ఛాంపియన్గా నిలిచాడు. రన్నర్ గా డిగ్రీ కాలేజ్ విద్యార్థి పవన్ . టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్లో విజేతగా గెలుపొందిన విద్యార్థికి టోర్నమెంట్ మెమొంటో మరియు సర్టిఫికెట్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామయోగి అధ్యాపకులు దేవదానం వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌కు సముచిత స్థానం కల్పించాలి



**పొన్నూరు పెన్ పవర్ నవంబర్ 14**

తెలుగుదేశం పార్టీనే ప్రాణంగా భావిస్తూ అహర్నిశలు పార్టీ అభివృద్ధితో పాటు ప్రజల పక్షాన నిరంతరం పోరాడే వ్యక్తి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు టిడిపి సముచిత స్థానం కల్పించాలని మండల టిడిపి ముస్లిం నాయకులు కోరారు. గురువారం పట్టణంలోని అంజుమన్ షాదీ ఖానా లో నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ నాయకులు ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో 6సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి దూళిపాళ్ళ నరేంద్ర కుమార్కు మంత్రి పదవిని టిడిపి అధిష్టానము ఇవ్వకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ జగన్మోహన్ రెడ్డి పై పోరాటాలు చేసిన రాష్ట్రంలో ఒకే ఒక వ్యక్తి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో సంగం డెయిరీని ఆక్రమించుకునేందుకు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకొని నెల రోజులు పాటు నరేంద్ర కుమార్ జైలుకెళ్లిన విషయాన్ని పార్టీ గుర్తించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పై జరిగిన పోరాటంలో అధిక అక్రమ కేసులకు గురైన వ్యక్తి నరేంద్ర కుమార్ అన్నారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల ఆవేదనను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం కోసం మాత్రమేనని తెలిపారు. ఇకనైనా చంద్రబాబు నాయుడు ఆలోచించి నిత్యం ప్రజల్లో ఉండే ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు భాష, షేక్ బాజీ సాహెబ్ (అడ్వకేట్), మక్బూల్ బేగ్ (అడ్వకేట్ ), సాలెహ బేగ్ జానీ, బాబ్జి, కరిముల్లా, బాజీ, హుస్సేన్, పఠాన్ ఫైజుల్లా ఖాన్ (పండు), హమీద్, హబీబుల్లా, షకూర్, జానీ, కాజా, అక్బర్, సర్దార్, సిలార్, అబ్దుల్లా, లాడెన్, రియాజ్, మెయిన్ భాష, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరం హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం, బంగారు బాల్యం కార్యక్రమం

భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.

దేశం గర్వించదగ్గ ఉన్నత విలువలు కలిగిన మహానేత జవహర్లాల్ నెహ్రూ.

విద్యార్థులకు జవహర్లాల్ నెహ్రూ జీవిత విశేషాలు దేశానికి ఆయన చేసిన సేవలు ఆయన గొప్పతనాన్ని వివరించిన ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి.

వ్యాసరచన వకృత్వ ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ -విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు.









**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 14.**

కొమరోలు మండలం అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం జాతీయ బాలల దినోత్సవం బంగారు బాల్యం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆ సందర్భంగా పాఠశాలల ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షత వహించగా, ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ స్వర్ణ ప్రవీణ్, గ్రామ సచివాలయ కార్యదర్శి పోతుగంటి దస్తగిరి పలువురు గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఆ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గురుస్వామి ఉపాధ్యాయులు ముఖ్య అతిథులు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయులు గురు స్వామి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో నెహ్రూ పాత్ర ఎంతో కీలకమైందని ,జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి ఆయన ఎన్నో ఉద్యమాలు నడిపారని ,అనేక పర్యాయాలు జైలుకు కూడా వెళ్లారని ,అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో దేశ స్వాతంత్రమే లక్ష్యంగా కృషి చేశారని అంటూ చాచా నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు .ఆంగ్లేయులు నెహ్రూను జైలులో పెట్టినప్పటికీ అక్కడే ఆయన హిస్టరీ ,డిస్కవరీ ఆఫ్ ఇండియా వంటి అనేక గ్రంథాలను రచించారని , అనేకమంది దేశభక్తులకు నెహ్రూ రాసిన గ్రంథాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు .జవహర్లాల్ నెహ్రు భారత తొలి ప్రధానిగా పదవి చేపట్టి దేశ అభివృద్ధికి, ఔన్నత్యానికి ఎంత ఘన కృషి చేసి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పారని పేర్కొన్నారు. రాజకీయంగా భారత తొలి ప్రధానిగా ఎంతో బిజీగా ఉంటున్నప్పటికీ సమయం తీరిక చేసుకొని చిన్నపిల్లలతో ముచ్చటిస్తూ గడిపే వారని, చిన్న పిల్లలంటే ఆయనకు ఎనలేని ప్రేమ అని, అంతేకాక గులాబీ పువ్వులు అంటే నెహ్రూ ఎంతో ఇష్టమని అందువల్ల ఆయన గులాబీ పూలవనంలో ఎక్కువ సమయం గడిపే వారిని అన్నారు 1964 సంవత్సరంలో జోహార్ లాల్ నెహ్రూ తుది శ్వాస విడిచారని, అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జవహర్లాల్ నెహ్రు జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల చెందిన పలు ఉపాధ్యాయులు చాచా నెహ్రూ దేశానికి ,సమాజానికి చేసిన సేవలను కొనియా అడుగుతూ ఉపన్యసించారు ,అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి . బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ , ఆటలు, సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు కార్యక్రమం ముగింపులో బహుమతులు అందించి అభినందించారు. ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటనారాయణ ,ఎస్ చంద్రమోహన్ ,కే సుజాత, శివరాం ప్రకాశరావు ,గురువయ్య, జూనియర్ అసిస్టెంట్ పకీరయ్య, ఆఫీస్ అబార్డినేటర్ అశ్విని దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల కన్నీళ్లు తుడిచేందుకే పెదపూడి

### పేదల సంతోషమే నా ఆశయం -మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్





**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 14**

పెదపూడి విజయ్ అనే నేను పేదరికం నుండే వచ్చానని,పేదల కష్టాలు తెలుసని,పేద ప్రజల కష్టాలు, ఇబ్బందులకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం తనకు మాల కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించినదని పెదపూడి విజయ్ అన్నారు. ఉప్పుగుండూరు గ్రామంలో దళిత నిరుపేద కుటుంబానికి చెందిన నలతోటి రవి కుమార్ పూరిల్లు కాలిపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించి నేనున్నానంటూ భరోసా కల్పించారు.అంబేద్కర్ నగర్ కు చెందిన నలతోటి రవికుమార్ కు చెందిన పూరిల్లు విద్యుత్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది.సంఘటన గురించి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ గ్రామంలోని ఆ కుటుంబాన్ని కలిసి పరామర్శించి,వారితో మాట్లాడి వారి సమస్యలను,జరిగిన ప్రమాదాన్ని అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన ఇల్లుని,విద్యుత్ సర్క్యూట్ వలన గాయపడిన గేదెలను చూసి ఆయన చలించిపోయారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటికీ పక్కా గృహాలు నిర్మించుకోలేని పేదలు ఎంతమంది ఉన్నారని, కూటమి ప్రభుత్వ సహాయంతో ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా గృహాలు నిర్మించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు చేపడతానని ఆయన అన్నారు. నలతోటి. రవికుమార్ కు జరిగిన నష్టం పట్ల ప్రభుత్వ%ళి% దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పక్క గృహం నిర్మించేందుకు చర్యలు చేపడతానన్నారు.ఉన్నత అధికారులతో మాట్లాడి గాయపడిన పశువులకు వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు.తనవంతుగా కొంత ఆర్థిక సహాయం చేసి,ప్రభుత్వం తరుపున ఆ పేద కుటుంబానికి సాయం అందించేందుకు తన శ్రాయశక్తుల మేరకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.చైర్మన్ తో పాటు నాగులుప్పలపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తెలగతోటి జాన్సన్,మాల మహానాడు నాయకులు వాసుమల్లి నాగార్జున,తెలగతోటి పృధ్వి,స్టాలిన్,యాదల నాగరాజు, ఏసొబు, ఐజాక్, నగేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి పై శిక్షణా కార్యక్రమం



**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 14**

మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సుజాత అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయడానికి అవసరమైన పద్దతులు,అనుసరించవలసిన విధానాలను గురించి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వడమైనది.జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన టి.ఓ.టీలు నారాయణ,నితిన్ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు,ఇతర శాఖల నిధులను పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు .ఈ సందర్భంగా ఎంపీడీఓ పి.సుజాత మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పంచాయతీ కార్యదర్శులు అందరూ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా 31 జనవరి 2025 నాటికి పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ డా?పి.సుజాత ఈ.వో.ఆర్.డి నాగేశ్వరరావు ,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచులు,స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో జీవిస్తున్న వృద్ధుడు ఓబయ్యకు అమ్మ ఫౌండేషన్ శాశ్వత పెన్షన్ మంజూరు

ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నివాసానికి ఇల్లు కూడా లేక దుర్భర జీవితం గడుపుతున్న ఓబయ్య.

అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓబయ్య.

సమాచారం తెలుసుకొని శాశ్వత పెన్షన్ మంజూరు చేసిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.

డాక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ కు ధన్యవాదాలు తెలిపిన ఓబయ్య.



**కొమరోలు పెన్ పవర్ నవంబరు 14**

ఆధార్ కార్డు ,రేషన్ కార్డు లేక, నివసించడానికి ఇల్లు కూడా లేక ఒకవైపు వృద్ధాప్యం ,మరోవైపు అనారోగ్యం ,ఇంకోవైపు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రాజుపాలెం గ్రామానికి చెందిన ఓబయ్య కు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ శాశ్వత పింఛన్ మంజూరు చేశారు. కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన 70 సంవత్సరాల వయస్సు గల ఓబయ్య గత చాలా కాలం క్రితం రాజుపాలెం కు వలస వచ్చి జీవిస్తున్నాడు .తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ,వైద్యం చేయించుకునేందుకు తగిన స్థోమత లేకపోవడంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నాడు. ఓబయ్య పరిస్థితిని రాజుపాలెం గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు నేరెళ్ల రాజేష్ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్ కు తెలియజేశారు. అందుకు స్పందించిన వెంకటేశ్వర్లు యాదవ్ ఓబయ్య అనే వృద్ధునికి శాశ్వత పెన్షన్ మంజూరు చేశారు. నవంబర్ మాసానికి చెందిన పెన్షన్ను నేరెళ్ల రాజేష్ ద్వారా బాధితుడు ఓబయ్యకు అందజేయించారు. ఆ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ పేద, నిరుపేదలు ,బడుగు బలహీన వర్గాలు ,వితంతువులు వృద్ధులు, వికలాంగులు నిస్సహాయులు, విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నదని ,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందుతున్నదని పేర్కొన్నారు. రాజుపాలెం గ్రామానికి చెందిన ఓబయ్య అనే వృద్ధునికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ శాశ్వత పెన్షన్ మంజూరు చేసి గత ఐదు నెలలుగా క్రమం తప్పకుండా ప్రతినెల పెన్షన్ అందజేస్తున్నారని తెలిపారు .తన అనారోగ్యం వృద్ధాప్యం ,ఆర్థిక ఇబ్బందులను గుర్తించి తనకు ప్రతినెల పెన్షన్ అందజేస్తున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు కోశాధికారి సుధాకర్ కు ,కార్యవర్గ సభ్యులకు ఓబయ్య ధన్యవాదాలు తెలిపారు.



# చీరాల సెయింట్ ఆన్స్‌లో విజయవంతంగా ముగిసిన జె.య న్.టి.యు.కె. వెయిట్ లిఫ్టింగ్ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, యూనివర్సిటి టీమ్ సెలక్షన్స్

**చీరాల, నవంబర్ 14,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో, జె.యన్.టి.యు కె కాకినాడ వారి వెయిట్ లిఫ్టిం గ్ (పురుష మరియు స్త్రీలు ), ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, యూనివర్సిటి టీమ్ సెలక్షన్స్ విజయవంతంగా ముగిసినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణా రావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు లు సంయు క్తంగా తెలియజేశారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు మాట్లాడు తూ, శారీరకఆరోగ్యమే, మా నసిక ఆరోగ్యాన్ని ధృడంగా ఉంచుతుందని, వెయిట్ లిఫ్టిం గ్ వలన శారీరక ధృడత్వం పెరుగుతుందన్నారు. ఈ ఇంటర్ కాలేజ్ టోర్న మెంట్ కు, జె. యన్.టి.యు కాకినాడ పరిధిలోని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనే విద్యా ర్థులకు, తగిన వసతిఏర్పాట్లు చేసినట్లు, కళాశాల వ్యాయా మ ఉపాధ్యాయులు, జె.యన్. టి.యు.కె. స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో స్పో ర్ట్స్ కౌన్సిల్, జె.యన్.టి.యు కె నుండి డాక్టర్ యన్.శేషగిరి రావు పరిశీలకులుగా విచ్చేసి నట్లు తెలిపారు. వివిధ కేటగి రిలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలను ప్రకటించారు. ఉమెన్స్ కెటగిరి 45కె.జి ల విభాగములో వి.శ్రీనిధి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల మొదటి స్థానములో, 49 కె.జిల విభాగములో వి. జెసి. గ్రేసి, యస్. ఆర్.జి.ఇ.సి గుడ్లవల్లేరు, మొదటి స్థానము, 55కె. జిల విభాగములో యం. కావ్య, పేస్ కాలేజి, ఒంగోలు, కె.వి.యస్.యం వర్షిణి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల,, 59 కె. జిల విభాగములో కె. హైమావతి, న్యూటన్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజి, మంచిర్యాల మొదటి స్థానము, యస్.కె.యన్ చాందిని, యస్.ఆర్.జి.ఇ.సి, గుడ్ల వల్లేరు, రెండవ స్థానము 64కెజిల విభాగములో పి.వి.వి రేష్మా ఆదిత్యా ఇంజినీరింగ్ కాలేజి, సూరంపాలెం మొదటి స్థానము, టి భార్గవి, క్విస్ కాలేజ్, ఒంగోలు, రెండవ స్థానము, కె. అనూష, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, మూడవ స్థానము, 71 కె.జిల విభాగములో కె. అనిత, యస్. ఆర్.జి.ఇ.సి గుడ్లవల్లేరు, మొదటి స్థానము, సి.హెచ్ సుభాషిణి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, రెండవ స్థానము, ఎ. త్రివేణి,



యస్. ఆర్.జి.ఇ.సి గుడ్లవల్లేరు, మూడవ -స్థానము 76 కెజిల విభాగములో కె. పూజిత, యస్. ఆర్.జి.ఇ.సి గుడ్లవల్లేరు, మొదటి స్థానము, డి. లావణ్య, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, రెండవ స్థానము, కె. హెప్సిబా, యస్. ఆర్.జి.ఇ.సి గుడ్లవల్లేరు, మూడవ స్థానము, 81 కె.జిల విభాగములో యు. జాతవేద, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల మొదటి స్థానములో, 87 కె.జిల విభాగములో యం. హెప్సిబా, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, మొదటి స్థానము, యస్. తమరిన్ సుల్తానా, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల రెండవ స్థానము, 87 కె.జిలలో సి.హెచ్. జోత్స్న గాయత్రి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల మొదటి స్థానము, పి. పద్మ సాహిత్య, రెండవ స్థానము సాధించారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల 212 పాయింట్లు సాధించి మొదటి స్థానములో, 203 పాయింట్లు సాధించి యస్. ఆర్.జి.ఇ.సి గుడ్లవల్లేరు రెండవ స్థానములో టీమ్ చాంఫియన్ షిప్పు సాధించారు. ఈ పోటీలలో కె.హైమవతి, న్యూటన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మాచెర్ల మొత్తం 160 కె.జిలు ఎత్తి బెస్ట్ లిఫ్టర్గా అవర్డును కైవసం చేసుకున్నారు. పురుషుల విభాగములో 55కె.జిల కెటగిరిలో యు.యస్.యస్. వర్ధన్, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, మైలవరం, మొదటి స్థానము, పి.వి. సాయిరామ్, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, మైలవరం, రెండవ స్థానము, యస్.కె. మనస్సూర్, ఆర్.వి. ఐ.టి చేబ్రోలు, మూడవ స్థానము, 61 కె.జిల కెటగిరిలో పి. విక్టర్, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, మైలవరం మొదటి స్థానము, సి. హెచ్ మధుకిరణ్, క్విస్ కాలేజ్, ఒంగోలు, 67కె.జిల కెటగిరిలో కె.కె. సిద్దార్థ, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, మైలవరం, మొదటి స్థానము, యల్. ముని చరణ్, క్విస్ కాలేజ్, ఒంగోలు, రెండవ స్థానము, టి.యన్. తరుణ్, ఆర్.వి. ఐటి, చేబ్రోలు, మూడవ స్థానము, 73 కెజిల. కెటగిరిలో టి. గోపిచంద్, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, మైలవరం, మొదటి స్థానము, యు. ఉదయ్ లక్ష్మి కాంత్ ఆర్.వి, ఐ.టి, చేబ్రోలు, 81 కె.జి కెటగిరిలో, వి.భగవత్ బాలాజి, మిక్ కాలేజ్, మొదటి స్థానము, బి. జాన్ వాసు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల రెండవ స్థానము, జి. సంజయ్ క్రిష్ణ ఆర్.వి.ఐ.టి చేబ్రోలు, మూడవ స్థానము, 89కె.జి కెటగిరిలో యస్.జి ప్రసాద్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, మొదటి స్థానము, యస్.కె. యం మసూర్ ఆర్.వి.ఐ.టి చేబ్రోలు, రెండవ స్థానము, యస్.కె. బాషిద్రల్, ఆర్.వి.ఐ.టి చేబ్రోలు, మూడవ స్థానము, 102 కె.జిల కెటగిరిలో యస్.కె. నురిద్దీన్ ఆర్.వి.ఐ.టి, చేబ్రోలు, వి. వినయ్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల రెండవ స్థానము, 109 కె.జి. కెటగిరిలో యస్.కె. ఇమామ్ ఆలి, ఆర్.వి.ఐ.టి చేబ్రోలు, మొదటి స్థానము, 109ప్లస్ కెటగిరిలో డి. రామ్ కుమార్, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్, మైలవరం, సిహెచ్ కరుణ ప్రసాద్, మొదటి స్థానము, సి.హెచ్. కరుణ ప్రసాద్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల రెండవ స్థానము, సాధించారు. ఆర్.వి.ఐ.టి చేబ్రోలు, 246 పాయింట్లు సాధించి విన్నర్స్,168 పాయింట్లు సాధించి లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్, మైలవరం, రన్నర్స్ గా నిలచారు. వి.భగత్ బాలాజి, మిక్ కాలేజి కంచికచర్ల బెస్ట్ లిఫ్టర్ గా అవార్డు సాధించారు. ఈ ముగింపు కార్యక్రమములో కళాశాలఅక్రిడిటేషన్ డైరెక్టర్ డాక్టర్ సి.సు బ్బారావు, అడ్మినిస్ట్రేటివ్ మేనే జర్ ఆర్.వి.రమణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## దేవరపు హనుమంతరావు కు నివాళులర్పించిన తెదేపా నాయకులు

**పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, బోయాళ్ళ నారాయణరెడ్డి, అడుసు మల్లీ ప్రభాకర్, అమీర్జాన్, హుస్సేన్ రావు, డివి మనోహర్**





**పెన్ పవర్ పామూరు నవంబర్ 14**

మండలంలోని నుచ్చుపొద గ్రామ నందు గురువారం దేవరపు హనుమంతరావు మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు. ఈ సందర్భంగా దేవరపు హనుమంతరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ దేవరపు హనుమంతరావు తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకులు నుచ్చుపొద గ్రామానికి తీరని లోటు వారు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి వారి ఆత్మ కు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, అమీర్జాన్ బాబు, అడుసుమల్లి ప్రభాకర్, బోయళ్ళ నారాయణరెడ్డి, మోరబోయిన హుస్సేన్ రావు, డివి మనోహర్, గళ్ళ చెన్నయ్య , మెడబల్లి వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు

## వాకర్స్ అసోసియేషన్ నిర్వ హించిన ఉచిత డయాబెటిక్ క్యాంపుకు విశేష స్పందన

**చీరాల, నవంబర్ 14,పెన్ పవర్**

చీరాల ఎన్.ఆర్ అండ్ పి.ఎం. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రపంచ డయాబె టిక్ దినోత్సవం సందర్భంగా, ప్రేమ హాస్పిటల్ అధినేత, ప్ర ముఖ వైద్యులు డాక్టర్ ఇస్తర్ల బాబూరావు సారధ్యంలో, హై స్కూల్ గ్రౌండ్స్ నందు నిర్వహిం చిన, ఉచిత షుగర్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది.102 మంది షుగర్ టెస్ట్ వైద్య సేవలను అందుకున్నారు. ఈ సందర్భంగా డా. బాబూరావు మాట్లాడుతూ, ప్రపంచంలో అన్ని దేశాల కంటే, భారతదే శంలోనే మధుమేహ వ్యాధి గ్రస్తులు ఎక్కువగా వున్నారని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల లో అత్యధికంగా వున్నారని, ప్రతి రోజూ ఒక అర్ధ గంట వాకింగ్, వ్యాయామం చేస్తూ, పాలిష్ పట్టిన పదార్థాలు కా కుండా, పొట్టు వున్నవి తిం టూ, బేకరి ఫుడ్స్, జంక్ ఫుడ్స్ తినకుండా, కార్బోహైడ్రేట్లు తగ్గించి, ప్రోటీన్, ఫైబర్ వున్న ఆహార పదార్థాలను తినాలని, ముఖ్యంగా వైట్ రైస్,వైట్ షుగ ర్,వైట్ సాల్ట్ తగ్గించుకోవాలని, సూచించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షు లు పోలుదాసు రామకృష్ణ, చా రుగుళ్ళ గురుప్రసాద్, సుభాషి ణి, తిరుపతిరావు, పూర్ణచంద్ర రావు, మధుసూదనరావు, గు ద్దంటి రమేష్, నారాయణమూ ర్తి, శీరాం రమేష్,నాళం సత్య నారాయణ, నిత్యానంద లాల్, రాంబ్రహ్మం, చింతా రమేష్, వీ రాంజనేయులు, వాకర్స్ అసో సియేషన్ సభ్యులు, ప్రేమ హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## ఇతరులను కించపరిచేలా పోస్టులు పెడితే అడ్మిన్ దే బాధ్యత

**అసభ్యకర పోస్టులపై నిఘా పెంచిన పోలీస్ శాఖ -తప్పుడు సమాచారం షేర్ చేస్తే చర్యలు తప్పవు**

**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 14**

సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు/వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగానీ కుల/మత/రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు.సోషల్ మీడియాలో అసభ్యకరమైన,అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు చేపడతామని గ్రూప్ అడ్మిన్ దే బాధ్యతని ఆయన తెలిపారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్)ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన,అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా



షేర్ చేసే వారిపై,సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం,కుట్ర చేయటం వంటివి కూడా చట్టరీత్య నేరమని తెలిపారు.సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు సైబర్ సెల్ లోని సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారని,కావున సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్టల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,ఒకసారి కేసు నమోదు అయితే ఉద్యోగావకాశాలు, పాస్‌పోర్ట్, వీసాల కోసం ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు.

## దేవాదాయ శాఖ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పెన్ పవర్ పామూరు నవంబర్ 14**

స్థానిక బిజెపి కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ 17/10/2024 తేదీ న పామూరు శ్రీవల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానం నకు సంబంధించిన పొట్టి శ్రీరాములు వీధిలో ఉండబడిన దేవస్థానం సంబంధించిన రూములకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అధికారికముగా కోర్టు ఆర్డర్ ద్వారా తాళాలతో కూడిన సీలు వేయడం జరిగింది 12/11/2024 తేదీన రాత్రి 9 గంటల ప్రాంతంలో సోమిశెట్టి మాల్యాద్రి గారి సతీమణి గారు కొందరు వ్యక్తుల ప్రోత్సాహంతో అధికారులు వేసిన సీలు తాళములను పగలగొట్టి వారి సొంతంగా తాళములు వేస్తున్న సందర్భాన్ని గమనించిన, బిజెపి పార్టీ వారుగా మేము సంబంధిత అధికారులకు, పోలీసు వారికి ఫిర్యాదు చేసి మరల అధికారుల ద్వారా తాళములు వేసి సీలు వేయించటం జరిగింది చట్టపరముగా అధికారులు వేసినటువంటి సీలు తీసి తాళముల పగలగొట్టి, సొంత తాళాలు వేసిన,వారిని ప్రోత్సహించిన వారందరినీ పోలీసు, దేవస్థానం అధికారులకు పేర్లతోటి వారందరినీ, అప్పజెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి పాల్పడిన వారందరి మీద సివిల్ అండ్ క్రిమినల్,నాన్ బుల్ బెల్ సెక్షన్లు కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేస్తున్నాం. లేనియెడల ఈ విషయం మీద సనాతన ధర్మం కోసం దేవస్థాన ఆస్తుల పరిరక్షణ కోసం ఇలాంటి వారిపై చర్య తీసుకోవాలని బిజెపి పార్టీ,హిందూధర్మికుల సంఘాలు తోటి ప్రజా ఉద్యమం చేపట్టవలసిన వస్తుంది,ఈ విషయ మై నియోజకవర్గం అభివృద్ధి దేయంగా పనిచేస్తున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గారు తక్షణం స్పందించి చట్టానికి వ్యతిరేకంగా తాళాలు పగలకొట్టిన వారి మీద తగు చర్యలు తీసుకునే విధంగా అధికారులతో మాట్లాడి సనాతన హిందూ ధర్మాన్ని,దేవస్థానం ఆస్తులను కాపాడాలని భారతీయ జనతా పార్టీ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీను, మండల ఉపాధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరెడ్డి,పేరమణ విజయకుమార్ చారి,ద్రోణాదుల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర ఉనికి బాగుండాలంటే తాబేళ్లు రక్షణ అవసరం

**ఇండియన్ కోస్ట్ గార్డ్ అసిస్టెం ట్ డైరెక్టర్ యస్. శివ బాలన్**

**వేటపాలెం, నవంబర్ 14,పెన్ పవర్**

వేటపాలెం మండలం రామా పురం గ్రామ పామ్ కోస్ట్ రిసార్ట్ నందు, ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఐ టి సి బంగారు భవిష్యత్ కార్యక్రమ సౌజన్యం తో, మడ మొక్కల పెంపకం, సంరక్షణ, సముద్ర తాబేళ్లు రక్షణ అంశం పై, జరిగిన వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా ఇండి యన్ కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ డైరె క్టర్ యస్ శివ బాలన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సముద్ర ఉనికి బాగుండాలంటే తాబే ళ్ల రక్షణ అవసరం



అని, వేటకు వెళ్లే మత్స్య కారులు సంరక్షిం చాలని కోరారు. ఎఫ్ డీ ఓ. రవీంద్ర మాట్లాడుతూ, మడ మొక్కలు ఉన్న ప్రాంతం లో నిరంతరం మత్స్య సంపద పెరుగుతుందని, మడ అడవు లు గ్రామానికి, సంరక్షణగా ఉంటాయని తెలిపారు. ట్రీ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టరు సుప్రజ ధరిని మాట్లాడుతూ, 2002 ట్రీ ఫౌండేషన్ ద్వారా, సముద్ర తాబేళ్లు రక్షణ కు నిర్వహిస్తున్న కార్యక్రమాలను, పి పి టి, వీడియోల ద్వారా, హాజరైన 70 మందికి వివరిం చారు.మత్స్య కారులు వేటలో టేకు వల వాడవద్దని,టేకు వల వాడకం వలన, సముద్ర తాబే ళ్లు చిక్కుకొని, చని పోతున్నా యని తెలిపారు కార్యక్రమం లో ఐ టి సి సీనియర్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ సాయి గౌతమ్ (బంగారు భవిష్యత్ కార్యక్ర మం)మాట్లాడుతూ, సూర్య లంక, ఎటిమొగ, పొట్టి సుబ్బ య్య పాలెంలలో, మడ మొక్క లు నర్సరీ, మొక్కలను, అటవీ శాఖ సహకారం తో పెంచుతు న్నామని తెలిపారు. కార్యక్ర మానికి ప్రకాశం జిల్లా సమన్వ య కర్త శవనం చంద్రా రెడ్డి అధ్యక్షత వహించగా, వేటపా లెం అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పుల్లరి పాలెం బీటు ఆఫీసరు శిరీష, మోటు పల్లి బీట్ ఆఫీసర్ మునిమ్మ, మెరైన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, ప్రకాశం జిల్లా బాపట్ల జిల్లా సముద్ర తాబేళ్లు రక్షణ దళ సభ్యులు, ట్రీ ఫౌండేషన్ ఐటిసి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సురాజ్ ప్రధాన్, కృష్ణా జిల్లా సమన్వయ కర్త నాగరాజు, ట్రీ ఫౌండేషన్ సెల్విన్ గణపతి, మత్స్య కార గ్రామాల కాపులు, పెద్దలు, అకౌంటెంట్ దేవ శాంత కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

## బంగారు బాల్యంపై అవగాహనా కార్యక్రమము





**పొన్నలూరు పన్ పవర్ నవంబర్ 14**

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా 14.11.2024 నుండి 20.11.2024 వరకు బంగారు బాలోత్సవాలు జరుగుచున్న క్రమములో గురువారం అనగా 14.11.2024 న గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు, పొన్నలూరు మండలములోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాటశాలలలో బంగారు బాల్యం కార్యక్రమము నిర్వహించడం జరిగినది.అందులో భాగముగా ఈ రోజు బంగారు బాల్యం ముఖ్య ఉద్దేశము అనగా బాల కార్మికుల నిర్మూలన,14 సంవత్సరము లోపు బాల, బాలికలను పాటశాలలో చేర్పించడం,బాల్య వివాహములను అరికట్టడం, లైంగిక వేధింపుల నిర్మూలన బాల బాలికల ఆరోగ్య సంరక్షణ కు సంభందించి వాటి యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగినది. అనంతరం బాల బాలికల చేత ప్రతిజ్ఞ చేయించడము జరిగినది.ఈ కార్యక్రమము గ్రామ స్థాయిలో సంభందిత మండల కమిటీలు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమములో తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ డా.పి సుజాత ఉప సర్పంచ్ మండవ మురళి ,ఎంఈవోలు రవిచంద్రబాబు హరి బాబు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు ఐ సి డి ఎస్ రమాదేవి , కోటేశ్వరరావు ,డాక్టర్ కృష్ణ చైతన్య, శ్రీనివాస్ , పంచాయతీ సెక్రటరీ నారాయణ ,శ్రీనివాస్ మాచర్ల సార్, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు, పాఠశాల ఉపాధ్యాయులు, మండల స్థాయి కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, విత్త నాలు అందజేయాలి

**వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కావూరి రమణా రెడ్డి**



**చీరాల, నవంబర్ 14,పెన్ పవర్**

భారీ వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు, నష్టపరిహా రం అందించడంతో పాటు, ఉచితంగా విత్తనాలు అందించే లా చూడాలని, ప్రభుత్వానికి వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కావూరి రమణా రెడ్డి విజ్ఞప్తి చేశారు.గత రెండు రోజులుగా, వరుసగా కురుస్తు న్న భారీ వర్షాలకు, పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహా రం అందజేయడంతో పాటు, ఉచితంగా విత్తనాలు అందజే యాలని, వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కావూరి రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరా రు. నీట మునిగిన మొక్కజొ న్న పొలాలను, మాజీ చైర్మన్ కావూరి రమణారెడ్డి పరిశీలిం చారు. గవిని వారి పాలెం, కావూరి వారి పాలెం, తోట వారి పాలెం పంచాయతీ లోని మొక్కజొన్న సాగు చేశారని, ఎక్కువగా గవిని వారి పాలెం లో సాగు చేశారని, 20 రోజుల లోపు పైర్లు, ఎక్కువగా పాడ య్యే పరిస్థితి కనిపిస్తుందన్నా రు. అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి, పంట నష్ట పరిహారాన్ని, రైతులకు ఉచితంగా విత్తనాలను అం దించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పోసాని కృష్ణ మురళి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

**టిడిపి పట్టణ అ ధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరా వు**

**చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోసాని కృష్ణ మురళి పై, ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**చీరాల, నవంబర్ 14, పెన్ పవర్**

టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు పట్ల, అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణ మురళి పై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. చీరా ల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య ఆదేశాల మేరకు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో, తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి ఫి ర్యాదు చేసి, వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను తో పాటు, టిడిపి నాయ కులు బక్కా శివప్రసాద్ రెడ్డి, మూర్తి, వెంకటేశ్వర్లు, నరాల తిరుపతి రాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఫలించిన రాంబాబు దీక్ష

**వేటపాలెం ,పెన్ పవర్ , నవంబర్ 14**

శిధిలావస్థకు చేరిన పందిళ్ళపల్లి పీహెచ్సీ భవనం స్థాని కొత్త భవనం నిర్మించాలంటూ చెరుకూరి రాంబాబు 14 రోజులపాటు చేసిన రిలే నిరాహారదీక్ష ఫలించింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం డిఎంహెచ్ఓ విజయమ్మ పందిళ్ళపల్లికి వచ్చి కొత్త భవనాన్ని త్వరితగతిన నిర్మిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి నిమ్మరసం తాగించి రాంబాబు చేత ఆందోళన విరమింప చేశారు. ప్రజారోగ్యానికి,వారి భద్రతకు తగిన ప్రాధాన్యమిస్తామన్నారు.



# దక్షిణాఫ్రికాపై మూడో టీ20లో విజయంతో ఒక రికార్డు సాధించిన భారత్

**విదేశాల్లో 100 టీ20 విజయాలు అందుకున్న రెండవ జట్టుగా నిలిచిన టీమిండియా**

**విదేశీ గడ్డపై 152 మ్యాచ్‌లు ఆడగా 43 ఓటములు చవిచూసిన భారత్**

**116 విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతున్న పాకిస్థాన్**



**హైదరాబాద్ పెన్ పవర్:** సెంచూరియన్ వేదికగా భారత్ - దక్షిణాఫ్రికా మధ్య బుధవారం జరిగిన మూడో టీ20లో విజయం సాధించిన టీమిండియా మరో రికార్డును సొంతం చేసుకుంది. విదేశాల్లో 100వ టీ20 గెలుపుని అందుకుంది. విదేశీ గడ్డపై 100 టీ20 విజయాలు సాధించిన రెండవ జట్టుగా భారత్ అవతరించింది. టీమిండియా విదేశాల్లో మొత్తం 152 టీ20 మ్యాచ్‌లు ఆడి 100 విజయాలు సాధించింది. 43 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. కాగా ఈ జాబితాలో దాయాది దేశం పాకిస్థాన్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. పాకిస్థాన్ విదేశీ గడ్డపై 116 విజయాలు సాధించి టాప్ ప్లేస్‌లో ఉంది. 84 విజయాలతో ఆఫ్ఘనిస్థాన్ మూడవ స్థానంలో ఉంది. ఆ జట్టు విదేశాల్లో 138 టీ20లు ఆడి 84 విజయాలు అందుకుంది. ఆఫ్ఘనిస్థాన్ సొంతగడ్డపై తక్కువ మ్యాచ్‌లు ఆడుతుంటుంది కాబట్టి మూడవ స్థానంలో నిలవగలిగింది. ఇక అగ్రశ్రేణి జట్లలో ఒకటైన ఆస్ట్రేలియా విదేశాల్లో 137 టీ20 మ్యాచ్‌లు ఆడి 71 విజయాలు సాధించింది. ఇంగ్లండ్ విదేశాల్లో 129 మ్యాచ్‌లు ఆడి 67 గెలుపులు సాధించి ఐదవ స్థానంలో ఉంది. కాగా సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో బుధవారం

జరిగిన మూడో టీ20లో భారత్ ఘనవిజయం సాధించింది. తిలక్ వర్మ సెంచరీ సాయంతో టీమిండియా నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆతిథ్య సఫారీ జట్టు ఛేదించలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 208 పరుగులకే పరిమితమైంది. దీంతో 11 పరుగుల తేడాతో భారత్ థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. దీంతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. నవంబర్ 15న జొహన్నెస్‌బర్గ్ వేదికగా నాలుగవ టీ20 మ్యాచ్ జరగనుంది.

# 8,0,3,4,4,0: 24 పరుగులకే 6 వికెట్లు.. ఆసీస్ పేసర్ల ధాటికి క్యూ కట్టిన పాక్ ఆటగాళ్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** గబ్బా స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టీ20 పాకిస్థాన్ ఆటగాళ్లు పెవిలియన్ కు క్యూ కడుతున్నారు. వచ్చామా వెళ్ళామా అనేట్టు వీరి ఆట సాగింది. వర్షం కారణంగా తొలి టీ20 మ్యాచ్ ను 7 ఓవర్లకు కుదించారు. ఆస్ట్రేలియా 4 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది. 94 పరుగుల లక్ష్య ఛేదనలో ఆసీస్ పేసర్ల విజృంభించడంతో పాకిస్థాన్ ఒకదశలో 24 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. తొలి ఓవర్ మొదటి రెండు బంతులకు ఫోర్లు కొట్టి ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభించిన సాహిబ్జాదా ఫర్హాన్.. మూడో బంతికి జాన్సెన్ బౌలింగ్ లో ఔటయ్యాడు. జేవియర్ బార్ట్‌లెట్ రెండో ఓవర్లో కెప్టెన్ రిజ్వాన్ తో పాటు ఉస్మాన్ ఖాన్ ను పెవిలియన్ కు పంపాడు. నాథన్ ఎల్లిస్ వేసిన నాలుగో ఓవర్లో బాబర్ ఆజం, ఇర్ఫాన్ ఖాన్ ఔట్ కావడంతో పాకిస్థాన్ 16 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో నిలిచింది. నాలుగో ఓవర్లో ఆఘా సల్మాన్ ఔట్ కావడంతో ఆసీస్ విజయం ఖాయమైంది. ఈ ఆరుగురు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. చివర్లో అబ్బాస్ అఫ్రిది 20 పరుగులు చేయడంతో పాక్ నిర్ణీత 7 ఓవర్లలో 64 పరుగులు చేసి 29 పరుగుల తేడాతో ఓడిపోయింది. జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ తలో మూడు వికెట్లు తీసుకున్నారు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 93 పరుగులు చేసింది. మ్యాక్స్ వెల్ 19 బంతుల్లోనే 43 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 5 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. స్టోయినీస్ 7 బంతుల్లోనే 21 పరుగులు చేసి వేగంగా ఆడాడు.

# మ్యాక్స్ వెల్‌తో మాములుగా ఉండదు.. 140 కి.మీ బంతిని రివర్స్ స్వీప్‌తో సిక్సర్ బాదేశాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిస్బేన్ వేదికగా గబ్బా స్టేడియంలో పాకిస్థాన్ తో జరుగుతున్న మ్యాచ్ లో ఆస్ట్రేలియా విధ్వంసకర హిట్టర్ సూపర్ షాట్ తో అలరించాడు. తనకే సాధ్యమైన రివర్స్ స్వీప్ తో మరోసారి వావ్ అనేలా చేశాడు. అయితే ఈ షాట్ ఫాస్ట్ బౌలింగ్ లో కొట్టడం వైరల్ గా మారింది. తొలి టీ20లో భాగంగా షహీన్ అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్ మూడో బంతిని వేగంగా విసిరాడు. ఈ బంతిని మ్యాక్సీ థర్డ్ మ్యాన్ దిశగా సిక్సర్ బాదాడు. దాదాపు 140 కి.మీ బంతిని మ్యాక్స్ వెల్ రివర్స్ స్వీప్ తో సిక్సర్ కొట్టడం ఆసీస్ ఇన్నింగ్స్ కు హైలెట్ గా నిలిచింది. పేస్ బౌలింగ్ కావడం.. బౌండరీ 65 మీటర్లే ఉండడంతో ఈజీగా ఫ్లాట్ సిక్సర్ వెళ్ళింది. ఈ మ్యాచ్ లో అతను ఎదుర్కొన్న తొలి బంతినే నజీమ్ షా బౌలింగ్ లో రివర్స్ స్వీప్ ఫోర్ కొట్టాడు. అద్భుతమైన షాట్స్ తో పాటు బ్యాటర్ గాను మ్యాక్స్ వెల్ చెలరేగాడు. 19 బంతుల్లోనే 43 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 5 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. వర్షం కారణంగా 7 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా 4 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది. స్టయినీస్ 7 బంతుల్లోనే 21 పరుగులు చేసి వేగంగా ఆడాడు.

ఇరు జట్ల మధ్య ఇటీవలే ముగిసిన వన్డే సిరీస్ ను పాకిస్థాన్ 2-1 తేడాతో గెలుచుకున్న సంగతి తెలిసిందే. టీ20 సిరీస్ కూడా గెలిచి ఆస్ట్రేలియాకు షాక్ ఇవ్వాలని చూస్తున్నారు. మరోవైపు వన్డే సిరీస్ కోల్పోయిన ఆస్ట్రేలియా టీ20 సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.



ఆశు రెడ్డి తన స్టైల్‌లో గ్రీన్ లెహంగా ను చంపేసింది

# మరోసారి డోస్ పెంచిన 'రాజా సాబ్' భామ



**హైదరాబాద్ పెన్ పవర్:** చూపు తిప్పుకోకుండా చేసే అందం, ఆకట్టుకునే అభినయంతో సినిమా రంగంలో తనదైన మార్కును చూపిస్తూ దూసుకుపోతోన్న లేడీ మాళవిక మోహనన్. ఫేమస్ సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ కుమార్తెగా సినీ ప్రపంచానికి పరిచయం అయిన ఈ అమ్మడు.. 2013లోనే హీరోయిన్‌గా ప్రయాణాన్ని మొదలు పెట్టింది. కానీ, ఆ తర్వాత అంత వేగంగా సినిమాలు చేయడంలో మాళవిక విఫలం అయింది. మలయాళ ఇండస్ట్రీ నుంచి హీరోయిన్‌గా వచ్చిన మాళవిక మోహనన్.. ఆ తర్వాత దక్షిణాదిలోని అన్ని భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే, సుదీర్ఘమైన ప్రయాణంలో కొన్నింటిలో మాత్రమే మెరిసింది. ఇక, ఇప్పుడు మాళవిక మోహనన్.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న 'ది రాజా సాబ్'లో హీరోయిన్‌గా చేస్తోంది. అలాగే, కార్తీ సరసన 'సర్దార్ 2' సినిమాను కూడా చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది.

గతంలో కంటే ఇప్పుడు ఎంతో వేగంగా సినిమాలు చేస్తోన్న మాళవిక మోహనన్.. వీలైనంత ఎక్కువ సమయాన్ని సోషల్ మీడియాలోనే గడుపుతోంది. ఆ విషయం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ రూట్లోనే అమ్మడు తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన ఎన్నో విషయాలు, విశేషాలను తన అభిమానులతో పంచుకుంటోంది. తద్వారా తన ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది. సౌత్ ఇండియన్ హీరోయిన్, అందాల భామ మాళవిక మోహనన్ సోషల్ మీడియా వేదికగా ఊహించని గ్లామర్ ను హైలెట్ చేస్తోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఈ స్టార్ డాటర్ మరింత ఎక్కువగా గ్లామర్ డోస్ పెంచేసింది. ఇందులో భాగంగానే తాజాగా మాళవిక మోహనన్ డిజైనర్ ట్రేడీషనల్ డ్రెస్‌లో దిగిన కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. మాళవిక మోహనన్ తాజాగా షేర్ చేసిన ఫొటోల్లో ఆమె అందాలు ఓ రేంజ్‌లో హైలైట్ అవుతున్నాయి. ఇంకేముంది.. ఈ పిక్స్‌కు నెటిజన్ల నుంచి అదిరిపోయే రీతిలో స్పందన లభిస్తోంది. ఫలితంగా 'ది రాజా సాబ్' హీరోయిన్ షేర్ చేసిన ఈ ఫొటోలు క్షణాల్లోనే ఫుల్ వైరల్ అయిపోయాయి. ఇక, ఈ పిక్స్‌కు చాలా మంది కుర్రాళ్లు తమదైన రీతిలో కామెంట్లను చేస్తూ హైలైట్ చేస్తున్నారు.



జ్ఞానేశ్వరి కాండ్రేగుల గోళ్లు సింపుల్‌గా కనిపిస్తున్నాయి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com